TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




శుక్రవారం మార్చి 06, 2026 | సంపుటి :01 | సంచిక :47 | కరీంనగర్ | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## సైనిక ఘర్షణల ద్వారా సమస్యలను పరిష్కరించలేం: ప్రధాని మోదీ



- ఉక్రెయిన్, పశ్చిమాసియా: ఈ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు త్వరగా ముగియాలని, దౌత్య మార్గాల ద్వారానే శాంతి సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు.
- మద్దతు: శాంతి కోసం జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు.

సైనిక ఘర్షణల ద్వారా ఏ సమస్యనూ పరిష్కరించలేమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో యుద్ధాలకు త్వరగా ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. భారత్ పర్యటనలో ఉన్న ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో చర్చలు నిర్వహించిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడారు.

2లో

## ఇరాన్‌పై దాడి కోసం భారత పోర్టులను అమెరికా వాడుతోందా? ఫ్యాక్ట్ చెక్ చేసిన కేంద్రం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం ఆందోళనను కలిగిస్తోంది. ఇరాన్‌పై దాడి కోసం భారత పోర్టులను అమెరికా వినియోగించుకుంటోందని అగ్రరాజ్య మాజీ అధికారి ఒకరు వ్యాఖ్యలు చేశారు. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార వార్తలంటూ కేంద్ర విదేశాంగ శాఖ 'ఫ్యాక్ట్‌చెక్'లో వెల్లడించింది.

యూఎస్ ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ మెక్‌గ్రెగొర్ అమెరికాలోని ఓ మీడియా ఛానల్‌లో మాట్లాడుతూ.. తమ బేస్‌లు ధ్వంసమయ్యాయని తెలిపారు. అందుకే సమీపంలోని భారత నేవీ బేస్‌లను అమెరికా (ఖుూూ) ఉపయోగించుకోవాల్సి వస్తోందన్నారు.



ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా-75

2లో

## అంతర్జాతీయ ప్రమాణాలతో నాంపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని వెల్లడించారు. నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. తొలి దశలో రూ.327 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## రూ.16వేల కోట్లతోనే మూసీ సుందరీకరణ పనులు చేయొచ్చు: కేటీఆర్



2లో

## ఘనంగా భట్టి తనయుడి వివాహం



### » సీఎం రేవంత్ తదితర ప్రముఖుల హాజరు

**హైదరాబాద్,మార్చి5:**
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం వైభవంగా జరిగింది. శంషాబాద్ లో జరిగిన వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారిని అభినందించారు. గవర్నర్ విజ్ణుదేవ్ వర్మ, నటుడు చిరంజీవి తదితర ప్రముఖులు కూడా వివాహ వేడుకకు హాజరయ్యారు. పలువురు మంత్రులు, మాజీమంత్రులు కూడా హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కూడా సూర్య విక్రమాదిత్య వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. బంధుమిత్రుల సమక్షంలో భారీ జనసందోహం మధ్య వీరి వివాహం ఘనంగా జరిగింది.

## అర్జున్ టెండూల్కర్ వివాహం

### హాజరైన లోకేశ్,బ్రాహ్మణి దంపతులు



2లో

## హోం మంత్రి వంగలపూడి అనితకు అస్వస్థత



అమరావతి: ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీలో అస్వస్థతకు గురయ్యారు. పరీక్షించిన వైద్యులు బీపీ ఎక్కువగా ఉన్నట్లు నిర్ధరించారు. అక్కడి నుంచి ఆమె చికిత్స కోసం విజయవాడ ఆస్పత్రికి వెళ్లారు. అనంతరం తన ఆరోగ్యం బాగానే ఉన్నట్లు హోం మంత్రి అనిత వెల్లడించారు. అలసట కారణంగా చిన్న ఇబ్బంది కలిగిందని, ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు.

## తిరుమలలో మాక్‌డ్రిల్.. పాల్గొన్న తితిదే విజిలెన్స్, సిబ్బంది

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు, పద్మావతి అతిథి గృహంలో గురువారం వేకువజామున నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించాయి. తొలుత రాంభగీచ అతిథి గృహం ఎదురుగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. జిల్లా యంత్రాంగంతోపాటు తితిదే విజిలెన్స్, ఫైర్, ఆలయ సిబ్బంది ఈ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్నారు. 160 మంది ఎన్ఎస్‌జీ గార్డులు, 30 మంది అధికారులు మాక్‌డ్రిల్‌లో పాల్గొన్నారు.



## మద్యం కుంభకోణం.. ప్రణయ్ ప్రకాష్ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు



2లో

- రూ. 3,200 కోట్ల కుంభకోణం: మద్యం సరఫరాలో నిబంధనలు ఉల్లంఘించి సుమారు రూ. 3,200 కోట్ల అక్రమ లాభాలు ఆర్జించినట్లు సీఐడీ నిర్ధారించింది.
- ఎన్నికల నిధులు: 2024 ఎన్నికల కోసం ఈ మద్యం సిండికేట్ సొమ్మును వివిధ ప్రాంతాలకు తరలించినట్లు ఆధారాలు

## ఎండలు షురూ.. ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

హైదరాబాద్: తెలంగాణలో భానుడు భగభగమంటున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మంలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని, వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.



## లడ్డూ కల్తీ..

### నివేదికలను వైకాపా తొక్కిపెట్టలేదా?: మంత్రి ఆనం



- నివేదికల అణిచివేత: గత వైకాపా ప్రభుత్వం హయాంలో లడ్డూ కల్తీకి సంబంధించిన నివేదికలను బయటకు రాకుండా తొక్కేశారని మంత్రి ఆరోపించారు.

అమరావతి: తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని నివేదికలన్నీ చెబుతున్నా.. వైకాపా సభ్యులు దుష్ప్రచారాలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఏపీ శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. తిరుమల లడ్డూపై స్టేట్‌మెంట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వైకాపా సభ్యులు నినాదాలు చేశారు. గందరగోళ పరిస్థితి తలెత్తడంతో మండలి ఛైర్మన్ మోషేను రాజు సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

"జగన్ నాయకత్వంలో నివేదికలను తొక్కిపెట్టిన విషయం అందరికీ తెలుసు. టెండర్లన్నీ మార్చి నిబంధనలను తుంగలో తొక్కారు. తమకు అనుకూలంగా నిబంధనలను మార్చుకున్నారు. కల్తీ జరగడం వాస్తవమేనని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఒప్పుకొన్నారు కదా. ఆనాటి తితిదే ఛైర్మన్లే ఒప్పుకొన్నప్పటికీ.. వైకాపా నేతలు మాత్రం ఒప్పుకోవడం లేదు. వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది" అని ఆనం అన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 06, 2026

# సంపాదకీయం

## ఇద్దరు విలన్ల మధ్య అంతిమ యుద్ధం



చరిత్ర చూస్తే ఇరాన్‌లో ఖమేనీ అస్తిత్వానికి ఏర్పాట్లు చేసిందే అమెరికా. అమెరికాతో దోబూచులాడబట్టే ఖమేనీ ఎదిగాడు! డీక్లాసిఫైడ్ డాక్యుమెంట్స్ మీద గార్డియన్, బీబీసీ చేసిన రీసెర్చ్ మేరకు-- మిలిటరీ తిరుగుబాటు మళ్లీ జరగకుండా అమెరికాతో ఖమేనీ నిగూఢ ఒప్పందం చేసుకున్నాడు, ఆ మేరకు 1979లో ఇరాన్‌కు తిరిగి వచ్చి నాయకుడు కాగలిగాడు. ఇవి గ్లోబల్ పాలిటిక్స్. ఇవి మన దేశ రాజకీయాల కంటే అసహ్యంగాను ఆశ్చర్యకరంగానూ ఉంటాయి. ఇజ్రాయెల్ శత్రువైన హమాస్‌కు స్థావరాన్ని ఇచ్చి, రక్షణ కల్పించిన దేశం ఖతార్. ఇప్పుడు ఇదే ఖతార్‌పై ఇజ్రాయెల్ ఆజన్మశత్రువు ఇరాన్ దాడి చేసింది. ఇజ్రాయెల్‌కు యుద్ధ భాగస్వామి అయిన అమెరికా అదే ఇజ్రాయెల్ శత్రుదేశమైన ఖతార్‌లో తన ఎయిర్ బేస్ పెట్టుకుంది. ఇప్పుడు దాని మీద ఇరాన్ దాడి చేసింది. ఇవన్నీ గ్లోబల్ పెత్తనం కోసం రకరకాలుగా ఏర్పడే సమీకరణాలు.

దీన్ని గ్లోబల్ పాలిటిక్స్‌లో భాగంగా కాక ముస్లింల మీద దాడిగా చూసేవాళ్ళు గమనించాల్సింది ఏమిటంటే, అమెరికా--ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ జరిపిన దాడులన్నీ ముస్లిం దేశాలైన ఖతార్, బహ్రెయిన్, దుబాయ్‌లపైనే! 1965లో ఖమేనీ ఇరాక్‌లో తల దాచుకుంటే అక్కడి నుంచి వెళ్ళగొట్టింది ఇంకో అమెరికా వ్యతిరేక ముస్లిం నాయకుడు సద్దాం హుస్సేన్. సద్దాం హుస్సేన్ తరిమేస్తే ఖమేనీ తలదాచుకున్న దేశం ఫ్రాన్స్. అలా ఒక సెక్యులర్ దేశం మాత్రమే ఖమేనీకి గూడు కల్పించింది. ఖమేనీకి బతకడానికి సెక్యులర్ దేశం కావాలి, పాలించడానికి మాత్రం మత ఛాందసదేశం కావాలి.

అలానే గమనిస్తే-- ప్రపంచంలో ముస్లింలు అధికంగా వలస వెళ్ళిన దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండూ అమెరికా మిత్ర దేశాలే. ఎంత ద్వేషించినా ముస్లిం దేశాల నుంచి వలసపోయే వాళ్ళు సౌదీ, యూఏఈ తర్వాత ప్రాధాన్యం ఇచ్చే దేశం అమెరికానే. ప్రపంచంలో, ఒకపక్క ద్వేషిస్తూనే మరోపక్క అక్కడే సెటిల్ అవ్వాలని కలలు కనే దేశం ఏదన్నా ఉంటే అది అమెరికానే!ఈ ప్రపంచ పెత్తందారీ రాజకీయాలలో ఖమేనీని బలిపశువు అనుకోవటం సరికాదు. ఈ రాజకీయాలలో అతనూ ఒక ప్రధాన పాత్ర పోషించినవాడే. కుర్ద్‌లో సున్నీ ముస్లింల స్వయంప్రతిపత్తి కోసం జరిగిన తిరుగుబాటును నిర్దాక్షిణ్యంగా అణచివేసినవాడు ఖమేనీ. సెప్టెంబర్ 16, 2022న ఇరవై రెండేళ్ళ ఒక అమ్మాయిని కేవలం హిజాబ్ సరిగా వేసుకోలేదన్న కారణంగా చంపించినవాడు. పూర్తి షరియా 'లా' రూపొందించి మహిళల స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపిన ఘనుడు. 'జాన్, జిందగీ, ఆజాదీ' నినాదాలతో వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని చూసి విఫలమైనవాడు. ఒక్క సంవత్సరంలోనే ఈ తిరుగుబాటుకు సంబంధించి ఎన్నో కిడ్నాప్‌లు, అరెస్టులు, చిత్రహింసలు, హత్యలు చేయించాడు. గాజా యుద్ధంలో 75 వేల మందిని చంపడానికి ఇజ్రాయెల్‌కు రెండేళ్ళు పట్టింది. కానీ ఇరాన్ ఒక్క ఏడాదిలోనే స్వంత ప్రజలను 50 వేల మందిని చంపింది. అలాగని అక్కడ ఖమేనీని దేవుడిలా కొలిచేవాళ్ళు లేరని కాదు. ఎంత నియంతృత్వ పాలనలో అయినా ఆ నియంతను ఆరాధించే ప్రజలు ఉండనే ఉంటారు. హిట్లర్‌ను ఆరాధించిన ప్రజలూ అప్పట్లో లక్షల్లో ఉన్నారు. ఇదీ అంతే! ఇక అమెరికా విషయానికి వస్తే-- ఇరాన్ ప్రజలు ఖమేనీ నిరంకుశ పాలనలో ఎన్నో అగచాట్లు పడుతున్నారన్నది ఒక కారణంగాను; ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయన్నది రెండో కారణంగాను చూపించి ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై ఈ దాడి చేసింది. ఇరాన్ ప్రజల మీద అమెరికాకు ఎందుకంత గొప్ప ప్రేమ? ఒకప్పుడు 'మోస్ట్ వాంటెడ్'గా అమెరికా డిక్లేర్ చేసిన ×ూ×ూ టెర్రరిస్ట్ అహ్మద్ ఆల్ షరా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సిరియా కూడా నిరంకుశ పాలనలోనే ఉంది. అయితే ఈ నియంతను ట్రంప్ నిస్సిగ్గుగా 'బ్యూటిఫుల్ మేన్' అని అభివర్ణించి సిరియాపై ప్రేమ కురిపిస్తున్నాడు. ఛాందసవాద ముస్లిం నియంత పాలనలో ఉన్న సౌదీ అరేబియాతోనూ అమెరికా అచ్చిక బుచ్చికలాడుతుంది. కాబట్టి అమెరికా ఈ సందర్భంగా ఇరాన్ దేశ ప్రజల ఆకాంక్షలను గమనించి వారిని ఉద్ధరించడానికి ఇదంతా చేస్తున్నదని అనుకోవడానికి ఏమీ లేదు. ఇదో సాకు మాత్రమే. ఇక ఇరాన్ చేతిలో న్యూక్లియర్ బాంబు ఉందన్నది మరో కారణం. ప్రపంచంలో న్యూక్లియర్ బాంబులు అమెరికా, ఇజ్రాయెల్ వద్ద మాత్రమే ఉండాలి, ఇంక వేరే ఏ దేశం దగ్గర ఉండొద్దూ అనేది ఏ రకమైన న్యాయ సూత్రమో తెలీదు. ఇలాంటి ప్రశ్నలను ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు ఏవీ అడగవు. అణ్వాయుధాలే ఆందోళన అయితే--రష్యా, నార్త్ కొరియా, ఇండియాలపై కూడా దాడి చేయాలిగా! అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ యుద్ధాన్ని ప్రపంచ ఉద్ధరణ కోసం చేస్తున్నట్టు చెప్పుకోవడంలో ఆత్మవంచన ఏమీ లేదు, కేవలం పరవంచన మాత్రమే ఉంది. ఇంతవరకు నియంతలు అన్న ఆరోపణతో అమెరికా ఆయా దేశ నాయకులను చంపేసిన తర్వాత అక్కడ ఎక్కడా స్థిరత్వం ఉన్న ప్రభుత్వం రాలేదు. కుక్కను చంపే ముందు దానిపై పిచ్చిది అన్న ముద్ర వేయాలనే సూత్రాన్ని అమెరికా నిర్మొహమాటంగా పాటిస్తుంది.ఈ ప్రపంచ రాజకీయాలలో ఒకరికి ఒకరు మిత్రులే! ఒకరికి ఒకరు శత్రువులే! ప్రజలు ఈ సామ్రాజ్యవాద, మత విస్తరణవాద రాజకీయాలను తమకు అనుకూలంగా మలచుకొని అడుగు ముందుకేస్తూ వెళ్ళాలి. అంబేడ్కర్ ఈ దేశంలో దళిత రాజకీయాలు పరిచయం చేసినప్పుడు, ఇవి ఒక రాజకీయ చర్చ అని కూడా గమనించని ఈ దేశ నాయకుల మీదా, పార్టీల మీదా నమ్మకం పెట్టుకోకుండా బ్రిటిష్ వాళ్ళ దగ్గర తన ఎజెండాను చర్చకు పెట్టాకనే-- దళితులకు గాంధీ ఆలయ ప్రవేశం లాంటి రాజకీయ కార్యక్రమాలకు తావునిచ్చాడు. అంబేడ్కర్‌కు బ్రిటీషర్ల మీద ఏ మాత్రం ప్రేమ లేదు. అంబేడ్కర్ రాజకీయాలు ఒక దెయ్యానికీ ఇంకో దెయ్యానికీ మధ్యలో గొడవ పెట్టి లాభపడ్డాయి. ఇది రాజీపడటం కాదు. వ్యూహాత్మకంగా వ్యవహరించడం. ఎందుకంటే-- యుద్ధం ఎలాగూ దేనినీ పరిష్కరించలేదు. అలాగని ఎన్ని తరాలు పోరాటాలు చేసి, ఎన్ని యుగాల వరకు సమస్యలతో సంసారం చేయగలదు ఈ పౌర జీవితం!శత్రువును అనుకూలంగా ఉపయోగించుకోవడం, తర్వాత తగలబెట్టడం అమెరికా రాజకీయం. అలా అని ఆ శత్రువులూ అమాయకులు కాదు, వాళ్ళకు అమెరికా ఎత్తులు తెలియకా కాదు. యాసర్ అరాఫత్‌కు వ్యతిరేకంగా అమెరికా తనను పెంచి పోషించిందని హమాస్‌కూ తెలుసు. అలాగే, హమాస్ అమాయక బలి పశువు అసలే కాదు. ఇలాంటి రాజకీయాల్ని అమెరికా ఒక ఎత్తుగడగా కాక ఒక రాజీలానో, ఆత్మగౌరవ సమస్యలానో చూసి ఉంటే-- ఈ రోజు ఆ దేశం అగ్రరాజ్యం కాగలిగేది కాదు.ఇప్పుడు అమెరికా ఎత్తులు ఊహకందని స్థాయిలో ఉన్నాయి. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అనే నినాదం వెనుక అమెరికాను ఆర్థికంగా, మిలిటరీపరంగా అత్యంత సెక్యూర్డ్ పొజిషన్‌లో ఉంచే ప్రయత్నం ఉంది. రానురాను ఇది తీవ్రస్థాయికి చేరుతోంది. ఆ హోదా ఏ మాత్రం కదిలినా అమెరికా స్వీకరించే పరిస్థితిలో లేదు. నైజీరియాలో క్రిస్టియన్‌లపై బోకో హరాం అనే రాడికల్ ఇస్లాం సంస్థ ఊచకోత జరుపుతుంటే ఇదే అమెరికా అక్కడి ప్రభుత్వ తటస్థ వైఖరిని గర్హించి, తానే ముందుపడి ఆ సంస్థ స్థావరాలపై బాంబులు వేసింది. ఇలాంటివి చూసినప్పుడు-- అమెరికా ప్రపంచానికి ఆపద్బాంధవుడు లాగా అనిపిస్తుంది. కానీ ఆపద్బాంధవుడికీ ఒక రాక్షస రూపం ఉంది. అది మిగతా రాక్షసులను చంపడానికి సన్నద్ధమవుతోంది. ఒక రాక్షసుడు చంపబడ్డాడు అని ఆనందించలేం, చింతించనూలేం!

## మద్యం కుంభకోణం.. ప్రణయ్ ప్రకాష్ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ మద్యం కుంభకోణానికి సంబంధించి ఏ–52 ప్రణయ్ ప్రకాష్ రిమాండ్ రిపోర్టులో సీఐడీ సంచలన విషయాలు వెల్లడించింది. నిందితుడు కట్టా ప్రణయ్ ప్రకాష్‌ను నేపాల్ సరిహద్దులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రిమాండ్ రిపోర్టులోని అంశాలివీ..
మద్యం కుంభకోణంలో సుమారు రూ.3,200 కోట్ల అక్రమ లాభాలు ఆర్జించారు. మాన్యువల్ ఓఎఫ్ఎస్ విధానం ద్వారా ప్రముఖ మద్యం బ్రాండ్లను మార్కెట్ నుంచి అధికారులు తొలగించారు. కిక్‌బ్యాక్‌లు ఇచ్చిన కంపెనీలకే అనుకూలంగా మద్యం సరఫరా ఆర్డర్లు కేటాయించారు. మద్యం సిండికేట్ బ్రాండ్లను బలవంతంగా అమ్మేందుకు ప్రభుత్వ దుకాణాల సిబ్బందిని ప్రణయ్ ప్రకాష్ బెదిరించాడు. తాడేపల్లిలోని అపార్ట్‌మెంట్‌లో సేఫ్ హౌస్ ఏర్పాటు చేసి వందల కోట్ల నగదు నిల్వ చేశాడు. 2024 ఎన్నికల కోసం మద్యం సిండికేట్ నుంచి వచ్చిన సొమ్మును వివిధ ప్రాంతాలకు తరలించినట్లు సాక్ష్యాలు లభ్యమయ్యాయి.
డిస్టిలరీల నుంచి సిండికేట్ సభ్యులు రూ.150 నుంచి రూ.600 వరకు కేస్ వారీగా లంచాలు వసూలు చేశారు. షెల్ కంపెనీలు, బంగారు నగల వ్యాపారుల ద్వారా నల్లధనాన్ని వైట్ మనీగా మార్చినట్లు సీఐడీ నిర్ధరించింది. అదాన్ డిస్టిలరీస్ పేరుతో బినామీ కంపెనీని ఏర్పాటు చేసి వేల కోట్ల లావాదేవీలు జరిపినట్లు వెల్లడించింది. ప్రభుత్వ ఖజానాకు భారీ గండికొడుతూ మద్యం ధరలను 2 నుంచి 3 రెట్లు పెంచినట్లు రిపోర్ట్‌లో అధికారులు పేర్కొన్నారు. దుబాయ్, థాయ్‌లాండ్ మీదుగా ఆఫ్రికాకు పారిపోయిన నిందితుడు ప్రణయ్ ప్రకాష్.. తిరిగి వస్తుండగా అరెస్టు చేశారు. కోర్టు అనుమతితో నిందితుడిని మార్చి 13వ తేదీ వరకు జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

## రూ.16వేల కోట్లతోనే
### మూసీ సుందరీకరణ పనులు చేయొచ్చు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.
"రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమే. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం"అని కేటీఆర్ అన్నారు.

## నితీశ్ కుమార్ సంచలన నిర్ణయం రాజ్యసభకు వెళ్లనున్నట్లు ప్రకటన

**- బీహార్‌తో అనుబంధం కొనసాగుతుందని వెల్లడి**
**- బిజెపికి దక్కనున్న కొత్త ముఖ్యమంత్రి పదవి**

జేడీయూ అధ్యక్షుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా 'ఎక్స్' వేదికగా ధృవీకరించారు. దీంతో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటివరకు తాను మూడు సభల్లో సభ్యుడిగా ఉన్నానని, రాజ్యసభ సభ్యుడిగానూ సేవలందించి 'నాలుగు సభల క్లబ్'లో చేరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. 'రెండు దశాబ్దాలుగా మీరు నన్ను నమ్మి ఎంతో మద్దతిచ్చారు. అంకితభావంతో నా నేను విధుల్ని నిర్వర్తించాను. మీ మద్దతు, నమ్మకం వల్లే బిహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. నా పార్లమెంటరీ జీవితం ప్రారంభించినప్పటి నుంచి నా మనసులో ఓ కోరిక ఉంది. రాష్ట్ర స్థాయిలో రెండు చట్టసభలతో పాటు పార్లమెంట్‌లోని ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నాను. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా నా ప్రయాణాన్ని ప్రారంభించాలి అనుకుంటున్నాను. నూతన బాధ్యతలు చేపట్టాక కూడా బిహార్‌తో నా బంధం ఇలాగే కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు అందిస్తాను' అని నీతీశ్ కుమార ÷–ఎక్స్‌లో రాసుకొచ్చారు . నితీశ్ తాజా ప్రకటనతో.. బిహార్‌కు నూతన ముఖ్యమంత్రి ఎన్నిక అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతకే సీఎం పదవీ బాధ్యతలు దక్కవచ్చని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు బీజేపీ ఆశావహులు సీఎం కుర్చీ కోసం పోటీపడుతున్నారు. ఆ జాబితాలో ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రి దిలీప్ జాయస్వాల్, దిఘా ఎమ్మెల్యే సంజీవ్ చౌరాసియా వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. బిహార్‌లో గతేడాది నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. బీజేపీ, జేడీయూ కూటమి తరఫున నితీశ్ కుమార్ రికార్డ్ స్థాయిలో పదోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. అయితే.. దేశ వ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభకు వెళ్లేందుకు ఆయన నామినేషన్ వేయనున్నట్లు సమాచారం.

## గణపతి లొంగిపోతున్నట్లుగా ప్రచారం

**- సొంతూరులోనూ వార్తలపై ప్రజల ఆసక్తి**

మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామం బీర్‌పూర్ బుధవారం రాత్రి టెన్షన్ వాతావరణం నెలకొంది. మావోయిస్టు అగ్రనేత ఢిల్లీలో లొంగిపోతున్నాడని వార్తలు రావడంతో గ్రామంలో ఒకేసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. గ్రామంలోని వృద్ధులు, యువకులు, మహిళలు ఆసక్తితో టీవీల వద్ద కూర్చొని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకున్నారు. ఉపాధ్యాయుడిగా ఉండి ఉద్యమాల్లోకి వెళ్లిన గణపతి ఇప్పుడు ఎలా ఉన్నాడో చూడాలనే ఆత్రుతతో బీర్‌పూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.
ముప్పాల లక్ష్మన్‌రావ్ అలియాస్ గణపతి లొంగిపోవాలని 2013లో బీర్‌పూర్ గ్రామంలో అప్పటి ఎస్పీ శివకుమార్ ఆద్వర్యంలో అంతర్మథనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఎస్పీ శివకుమార్ బస చేశారు. వేదికపై గణపతి లొంగిపోవాలని జనస్రవంతిలో కలవాలని ఎస్పీ ఆహ్వానించారు.
అయితీఏ సిఎం రేవంత్ బుధవారం ఢిల్లీ వెళ్లడం, హోంమంత్రి అమిత్ షాను క లిసిన సందర్భంలో నక్సల్స్ లొంగుబాటుపై చర్చించారు. ఇటీవల లొంగిన నక్సల్స్ వివరాలు అందించారు. అందులో ప్రముఖులు ఉన్నారు. ఈ క్రమంలో గణపతి కూడా లొంగిపోతాడని, పోలీసుకలు టచ్‌లోకి వచ్చాడని ప్రచారం సాగింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

ఇరాన్ యుద్ధం కారణంగా బంగారం ధరలు భారీగా పతనం అవుతున్నాయి. రోజురోజుకు తగ్గుతూ ఉన్నాయి. తాజాగా దేశీయ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు భారీగా పడిపోయాయి. గురువారం ఉదయం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.980 తగ్గి.. రూ.1,63,530 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా భారీగానే తగ్గింది. 10 గ్రాములకు రూ.900 తగ్గి.. 1,49,900 పలుకుతోంది. ఇక బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,64,510 రూపాయలు..10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 1,50,800 రూపాయలు..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,23,380 రూపాయలు పలికింది. ఇరాన్–అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావంతో అంతర్జాతీయ గోల్డ్ మార్కెట్‌లో అనిశ్చితి నెలకొంది. ఫలితంగా దేశీయ మార్కెట్‌లో ధరలు భారీగా పతనం అయ్యాయి. హైదరాబాద్ నగరంలో 24, 22,18 క్యారెట్ల బంగారం ధరలు భారీగా తగ్గాయి. 24 క్యారెట్ బంగారంపై 980 రూపాయలు.. 22 క్యారెట్ బంగారంపై 720 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 780 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,63, 530 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,49, 900 దగ్గర ట్రేడ్ అవుతోంది..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,22,650 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## సైనిక ఘర్షణల ద్వారా సమస్యలను పరిష్కరించలేం: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఇటీవల ఈయూతో కుదుర్చుకున్న 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం'.. భారత్, ఫిన్లాండ్‌ల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు."భారత్, ఫిన్లాండ్‌లకు చట్టబద్ధ పాలన, చర్చలు, దౌత్యమార్గాలపై విశ్వాసం ఉంది. కేవలం సైనిక ఘర్షణల ద్వారా సమస్యలను పరిష్కరించలేం. అది ఉక్రెయిన్, లేదా పశ్చిమాసియా.. ఏదైనా కావచ్చు. వివాదాలను వీలైనంత త్వరగా ముగించేందుకు, శాంతిని నెలకొల్పేందుకు చేసే ప్రతి ప్రయత్నానికి మద్దతు ఇస్తూనే ఉంటాం" అని మోదీ (ఛీఱఅీవఅతీఖ వీశీఅఱ) తెలిపారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
ఫిన్లాండ్ అధ్యక్షుడితో చర్చల్లో భాగంగా ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. "ఏఐ నుంచి 6జీ వరకు, క్లీన్ ఎనర్జీ నుంచి క్వాంటం కంప్యూటింగ్ వరకు అనేక హైటెక్ రంగాల్లో పరస్పర సహకారానికి కట్టుబడి ఉన్నాం" అని చెప్పారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం భారత్‌కు వచ్చారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పర్యటన చేపట్టారు.

## ఇరాన్‌పై దాడి కోసం భారత పోర్టులను అమెరికా వాడుతోందా? ఫ్యాక్ట్ చెక్ చేసిన కేంద్రం

మొదటి పేజీ తరువాయి

అయితే ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ భారత విదేశాంగ ఫ్యాక్ట్‌చెక్ ఎక్స్‌లో పోస్టు చేసింది. "ఇవన్నీ తప్పుడు, నకిలీ ఆరోపణలు మాత్రమే. ఇలాంటి కల్పిత, నిరాధార వ్యాఖ్యలను నమ్మొద్దని హెచ్చరిస్తున్నాం" అని విదేశాంగ శాఖ వెల్లడించింది.

**ఇరాన్ యుద్ధనౌకపై దాడి**

హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌక (×తీఖఅ ఔఖతీంప్త్రఱఅజూ)పై దాడి జరిగిన వేళ ఈ అసత్య ప్రచారం బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా–75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసిన సంగతి తెలిసిందే. దాడి సమయంలో నౌకలో 180 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో కొంతమందిని శ్రీలంక దళాలు రక్షించగా.. 87 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. మిగతా వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నౌక విశాఖపట్నం నుంచి వెళ్తుండగా శ్రీలంక తీరంలో దాడి జరిగింది.

## దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

మొదటి పేజీ తరువాయి

దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్దాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## అర్జున్ టెండూల్కర్ వివాహం

మొదటి పేజీ తరువాయి



ముంబై,మార్చి5: మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. వీరిని సచిన్ టెండూల్కర్ కుటుంబం సాదరంగా స్వాగతించింది. అనంతరం.. ఈ కార్యక్రమానికి హాజరైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో లోకేశ్, బ్రాహ్మణిలు మాట్లాడారు. వివాహ వేడుకలో పాల్గొనడం కోసం లోకేశ్ దంపతులు గురువారం ఉదయం ముంబైకి బయల్దేరి వెళ్లారు.
ఈ సందర్భంగా నారా లోకేశ్ దంపతులు నవ వధూవరులైన అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌లను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కలిసి ఈ వేడుకను మరింత వైభవంగా మార్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అర్జున్ – సానియాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 06, 2026

## అభినందించాల్సింది పోయి ఆటంకాలు సృష్టించడం తగదు: మాజీ ఎమ్మెల్యే "సత్తి"

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**




కొవ్వూరి వంశీయులు అపార దానధర్మాలతో విశేష పేరు ప్రఖ్యాతలుగాంచిన గొల్లల మామిడాడకు చెందిన కీర్తిశేషులు కొవ్వూరి బసివిరెడ్డి విగ్రహ ప్రతిష్టాపన సూర్యనారాయణ మూర్తి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడాన్ని అడ్డుకోవడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఎవరైనా ముందుకు వస్తే అభినందించాల్సింది పోయి ఆటంకాలు సృష్టించడం తగదని హితవు పలికారు. ఆలయ రూపకర్త అయిన బసివి రెడ్డి విగ్రహాన్ని అదే ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించడంలో అభ్యంతరం ఏమిటని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి వైఖరిని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తప్పుబట్టారు.చింతా దొరబాబు తన సొంత ఖర్చులతో సన్నిహితుల సహకారంతో విగ్రహం తయారీకి ఆర్డర్ ఇచ్చి పనులు పూర్తి చేసిన తర్వాత ఆ క్రెడిట్ తమకు దక్కదనే భయంతోనే ఎమ్మెల్యే వివిధ రకాల అడ్డంకులు సృష్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. సూర్యనారాయణమూర్తి ఆలయ ప్రాంగణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయనివ్వబోమని చెప్పించడం, డిపార్ట్మెంట్ సాకులు చూపడం అనవసర రాజకీయ జోక్యమని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంమే, మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆలయ ఆవరణలో బసివి రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. క్రెడిట్ చోరీ చేసే ప్రయత్నం ఎమ్మెల్యే చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు.

## యూట్యూబర్ దారుణ హత్య.. ఇంట్లో కత్తి పోట్లతో..

భారత సంతతికి చెందిన ఓ యూట్యూబర్ కెనడాలో దారుణ హత్యకు గురైంది. గుర్తు తెలియని వ్యక్తి ఆమెను ఇంట్లోనే అతి కిరాతకంగా కత్తితో పొడిచాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా యూట్యూబర్ ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. లాసల్లే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పంజాబ్ మూలాలు కలిగిన నాన్సీ గ్రేవాల్ కెనడాలోని ఒంటారియోలో నివసిస్తోంది. నాన్సీ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. పంజాబ్‌కు సంబంధించిన విషయాలపై ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను వీడియోల రూపంలో తెలియజేస్తూ ఉంటుంది.

చాలా సందర్భాల్లో ఖలిస్థానీల తీరును తప్పుబట్టటంతో పాటు కెనడా, ఇండియాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల గురించి



కూడా మాట్లాడింది. సోషల్ మీడియాలో ఎంతో యాక్టీవ్‌గా ఉండే నాన్సీపై మంగళవారం రాత్రి గుర్తు తెలియని ఓ వ్యక్తి కత్తితో దాడి చేశాడు. విచక్షణా రహితంగా పలుమార్లు ఆమెను పొడిచాడు. అనంతరం అక్కడినుంచి పారిపోయాడు. రాత్రి 9 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. స్థానికులు ఈ సంఘటనపై లాసల్లే పోలీసులు, పారామెడిక్స్‌కు సమాచారం ఇచ్చారు.

విండ్సర్-ఎసెక్స్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సిబ్బంది రక్తపు మడుగులో పడి ఉన్న నాన్సీని ఆస్పత్రికి తరలించారు. నాన్సీని పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఉదయం నాన్సీ ఉంటున్న ఏరియాలోని రెండు ఇళ్లలో సోదాలు నిర్వహించారు. కాంక్రీట్ రహదారితో పాటు నాన్సీ నివసిస్తున్న ఇంటిలోకి వెళ్లే మెట్లపై పలు ఆధారాలను సేకరించారు. ఈ కేసుకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే డిటెక్టివ్ జామీ నెస్టర్‌కు ఫోన్ చేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ప్రజలను కోరారు..

## నిజాయితీగల జర్నలిజం ఏమైంది...!

- ప్రజలకి అధికారుల వద్ద న్యాయంజరకపోతే....
- ఒకప్పటి లగా ప్రశ్నించే జర్నలిజం ఎక్కడ.....?

**గున్నాల అనిల్ రెడ్డి భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి**

ప్రజలకి న్యాయం చేయాల్సిన అధికారులు ప్రజా ప్రతినిధులు లే అన్యాయం చేస్తూ వుంటే ...ఎవరిని సంప్రదించాలి...? మాకు దిక్కెవరు...?
నిజాయితీ గల అధికారులు లేరు...నాయకులు లేరు అంతా డబ్బు మయం....అయితే వీళ్ళని ప్రశ్నించే జర్నలిజం ఎక్కడ...? ఏమైపోయింది...ఒకప్పుడు నేను ఒక భారతీయ పౌరుడిని అని చెప్పుకోవడానికి గర్వం గా వుండేది...కానీ ఇప్పుడు ఎటు చూసిన...అవినీతి..రాజకీయ ముసుగులో కోట్ల అవినీతి...ప్రజా ధనాన్ని జీతాలు గా తీసుకుంటున్న అధికారులు..ప్రజలకి సరైనటు వంటి సేవలందించక లంచాల మత్తులో తేలియాడుతూ..ప్రజలకి అనేకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు...సిగ్గుందా అసలు మీరు తీసుకొనే జీతం మీరు కర్చు చేసే డబ్బులు అంతా ప్రజల సొమ్మే....కాదంటారా...? మనిషి నూటికి 90% కర్చుపెట్టేది...విధ్య ,వైద్యం కోసమే...కాదంటారా....? అందులోనూ అవినీతే...విధ్య, వైద్యం లోనూ కోట్ల రూపాయల ప్రజల వద్ద కొల్లగొడుతున్నారు....కాదంటారా...? ప్రజా ప్రతినిదులు నాయకులు విషయానికి వస్తె మన దౌర్భాగ్యం ఏంటంటే లుచ్చా పనులు చేస్తూ,కుంభకోణాలు చేస్తూ....భినామీల పేర్ల తో కోట్లు రూపాయల ప్రజా ధనాన్ని ప్రక్క త్రోవ పట్టిస్తున్నారు....? వీళ్ళు మనకు నాయకులా..? ప్రజల పట్ల సమాజం పట్ల కనీస అవగాహన లేని ప్రజా ప్రతినిధులుకి నాయకులకి మనం ఎన్నుకొని ఓట్లు వేసి గెలిపిస్తే.... ఓట్లు సమయం లో పిచ్చి కుక్కకంటే హీనంగా కాళ్ళు వెళ్ళ పడి




తీరా ఓట్లు వేసిన తరువాత....నాయకులు అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలకి సమస్య వస్తె మా నాయకుడు వున్నాడు అని ..నాయకుడి వద్ద కి వెళితే ఎవరు మీరు ఏ పంచాయితీ చూద్దాం లే తొందర పడితే పనులవ్వవు నిధులు వుండాలి కదా ఇలాంటివి ప్రజలు వినవల్సిన పరిస్థితి.... వీళ్ళ అయ్య జాగీర ప్రజల సొమ్ముతో విలాస వంతమైన బంగ్లలాలో వుంటు కోట్ల ప్రజల ధనాన్ని ప్రక్క త్రోవ పట్టించి ...ప్రజల కి కనీస అవసరాలు తీర్చలేని ...దౌర్భాగ్య స్థితిలో ప్రజా ప్రతినిధులు,నాయకులు వున్నారు అనటానికి సిగ్గు చేటు గా వుంది....ఇక మీడియా విషయానికి...వస్తె ప్రజలకి అధికారులు,ప్రజా ప్రతినిధులు వద్ద న్యాయం జరగకపోతే...నేరు గా మీడియా నీ ప్రజలు సంప్రదిస్తే...కొంత మంది జర్నలిజం ముసుగులో ఉన్న చిడపురుగులు...ప్రజల వద్ద విషయన్ని తెలుసుకొని సంబంధిత అధికారుల తో...ప్రజా ప్రతినిధులు తో ఏకమై ముడుపులకు కక్కుర్తి పడి ప్రజల సమస్యలను ప్రక్క దారి పట్టించి... అటు నాయకులకి,ఇటు అధికారులకి వత్తాసు పలుకుతున్నారు....ఇది ఇలా ఉంటే నిజాయితీ గల కొంతమంది విలేకరులు ప్రజల సమస్యలను గుర్తించి ప్రజా ప్రతినిధుల కు,నాయకులకు,అధికారులకు ప్రశ్నిస్తే తిరిగి రాజకీయ అండతో నిజాయితీగా గల విలేకరుల పై దాడి చేయటం,వారి పైన తప్పుడు ఆరోపణలు చేసి కేసులు పెట్టటం,కొంత మందిని హత మార్చటానికి కూడా వెనుకాడటం లేదు....అసలు ఎం జరుగుతుంది...చివరికి మీడియా ద్వారా కూడా మాకు న్యాయం జరిగే సమయానికి వాళ్ళ కలానికి అడ్డుపడుతున్నారు.....ఇదెక్కడి న్యాయం ఇదెక్కడి ప్రజాస్వామ్యం..... ప్రజా సేవ ముసుగులో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన నాయకులకు,అధికారులకి ఎదిరించే యువతి యువకులు రావాలి ...అవినీతిని అంత మొందించలి..ప్రజలకి న్యాయం చేయాలి ...అలాంటి ప్రజలకి నిజాయితీ గల జర్నలిస్ట్ ల సహకారం కావాలి......
నిజాన్ని నిర్భయంగా రాయగలిగే దమ్మున్న వాళ్ళు మాత్రమే జర్నలిజం ఫ్లాట్ ఫామ్ కి రండి..అంతే కానీ నాయకులకు అధికారులకి వత్తాసు పలుకుతూ ముడుపులకు కక్కుర్తి పడి వార్తలు రాసేవాళ్ళు దేశ ద్రోహుల తో సమానం ఇప్పటికైనా నైతిక విలువలు పాటించండి.... జర్నలిజాన్ని కాపాడండి

## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- ఓయూ బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు



**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 05:**
విద్యార్థులు పూర్తిగా అధ్యాపకులు, పాఠ్యపుస్తకాలపైన ఆధారపడకుండా సొంత పరిజ్ఞానంతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం డీన్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు అన్నారు. నారాయణగూడలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం 'బిజ్ స్పియర్ ఫెస్ట్-2026' పేరుతో నిర్వహించిన బిజినెస్ మీట్ ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించి ప్రదర్శనలో ఉంచిన ఎగ్జిబిట్స్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని అన్నారు. విద్యార్థులు సృజనాత్మకతను ఉపయోగించి కొత్త పద్ధతులను కనుగొనాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జాగృతి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ డి. జోసఫిన్ రెడ్డి, కార్యదర్శి ఎ. శశికిరణ్ రెడ్డి, ఎన్.నీతారెడి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేను జాతీయ క్రీడగా అభివృద్ధి చేయాలి

- సమురాయ్ ప్రొఫెషనల్ కరాటే వ్యవస్థాపకులు క్యోషి సిద్ధార్థ్ షా

**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 05:**
కాచిగూడ లోని శాంతి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సమురాయ్ ప్రొఫెషనల్ కరాటేలో గురువారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష విజయవంతంగా జరిగింది. సమురాయ్ ప్రొఫెషనల్ కరాటే వ్యవస్థాపకుడు అండ్ డైరెక్టర్, ఇండియా స్టైల్ చీఫ్ అయిన క్యోషి సిద్ధార్థ్ షా మార్గదర్శకత్వంలో విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇవ్వబడింది. గ్రేడింగ్ పరీక్షలో మొత్తం 54 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో వైట్ బెల్ట్ నుండి ఎల్లో బెల్ట్ వరకు 24 మంది విద్యార్థులు, ఎల్లో బెల్ట్ నుండి ఆరెంజ్ బెల్ట్ వరకు 30 మంది విద్యార్థులు ఉన్నారు.
గ్రేడింగ్ పరీక్షను కిక్కర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ గ్రాండ్ మాస్టర్ చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ బి. నాగరాజ్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. పరీక్ష సమయంలో, విద్యార్థులు తమ క్రమశిక్షణ, నైపుణ్యం, మార్షల్ ఆర్ట్స్ పట్ల అంకితభావాన్ని ప్రదర్శిస్తూ, కటా, దాడులు, కిక్‌లు,



బ్లాక్‌లు, పంచ్‌లు, ఆయుధ శిక్షణ, స్పారింగ్ వంటి వివిధ కరాటే విన్యాసాలు ప్రదర్శించారు. ఫైటర్స్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఎగ్జామినర్ మాస్టర్ కె. కార్తీక్ పరీక్షను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుచ్చి మిత్ర మండల్ ట్రస్టీ, వర్కింగ్ కమిటీ సభ్యుడు, శాంతి ప్రాథమిక పాఠశాల కరస్పాండెంట్ విపుల్ నిసార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంచలిత్ శాంతి ప్రాథమిక పాఠశాల సహ-కరస్పాండెంట్ పూనమ్ దేధియా హాజరయ్యారు.
బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష విద్యార్థులు కరాటే శిక్షణ పట్ల వారి పురోగతి, నిబద్ధతను ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన వేదికను అందించింది. తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రయత్నాలను, పరీక్ష సమయంలో ప్రదర్శించిన



క్రమశిక్షణను ప్రశంసించారు. సమురాయ్ ప్రొఫెషనల్ కరాటే వ్యవస్థాపకులు, ఇండియా స్టైల్ చీఫ్ క్యోషి సిద్ధార్థ్ షా మాట్లాడుతూ.. ఆత్మరక్షణకు దోహదపడే కరాటేను జాతీయ క్రీడగా అభివృద్ధి చేయాలని అన్నారు. కరాటేకు దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందని ఆయన తెలిపారు. బాలలు, యువతీ, యువకులు, మహిళలు తమ ఆత్మరక్షణ కోసం కరాటేను నేర్చుకోవాలని సూచించారు. నిరంతర సాధన ద్వారా కరాటేలో ప్రావీణ్యం సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## కేశానిపల్లి లక్ష్మీ దేవమ్మ దశదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వెంకటేశ్వర నగర్ కు చెందిన సగర సంఘం నాయకురాలు కేసానిపల్లె లక్ష్మీదేవమ్మ దశదిన వేడుకలు గురువారం జరిగాయి. ఈ వేడుకలకు శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు సదర సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు. పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్, ఆస్కానీ మారుతి సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం నాయకులు మోడల్ రవి సాగర్ ఆవుల వెంకటరమణ సాగర్, ఆస్కానీ వెంకటస్వామి సాగర్, రాష్ట్ర నాయకులు కె.పి రాములు సాగర్, మాజీ కార్పొరేటర్, నాయకులు జి సంజీవరెడ్డి, నాయిని చంద్రకాంత్ రావు, నరసింహ ముదిరాజ్, డాన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక

'ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 6 నుంచి 15 వరకు పది రోజులపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. నేటి నుంచి ఈ డ్రైవ్ కొనసాగనుంది. గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు, పరిశుభ్రత, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్ బుధవారం ఉత్వర్వులు జారీ చేశారు. పది రోజుల కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ సెల్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ పురోగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. '6న ఉమ్మడి జిల్లా స్థాయిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంచి పనితీరు కనబర్చిన కార్యాలయాలు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పత్రాలు అందించాలని' ఉత్తర్వులో ఆయన వెల్లడించారు.

## 30 ఏళ్ల గా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగం: ఎమ్మెల్యే నల్లమిల్లి

- పంట,మురుగు కాలవల్లో తూడు తొలగించాలన్న ఎమ్మెల్యే

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/అమరావతి):**
శాసనసభలో మాట్లాడేందుకు అవకాశం వచ్చిన ప్రతిసారి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజలు, ఉద్యోగులు, రైతులు,అంగన్వాడి ల సమస్యలు శాసన సభా సమావేశాల్లో ప్రస్తావించడం, సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుంది.గురువారం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలోని పంట కాలువలు,మురుగు కాలువల్లో తూడు సమస్యలు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రస్తావించడం జరిగింది. పంట కాలువలు,మురుగు కాలువల్లో తూడు పూర్తిగా తొలగించి డీసిల్టింగ్ చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో




తుల్యభాగ డ్రైన్,కేకే డ్రైన్, కంకణాల డ్రైన్, వెస్ట్ ఏలేరు డ్రైన్ ప్రధానమైన డ్రైన్ లు అని 30 ఏళ్లగా వీటన్నిటిలో పూడిక తీయకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. కాకినాడ మేడ లైన్ ప్రాజెక్టుకు సంబంధించిన బ్రిడ్జి నిర్మించడం జరిగిందని అది పూర్తిగా అలైన్మెంట్ చేసి ఫ్లో అడ్డుకునే విధంగా నిర్మించడంతో పెదపూడి మండలం ముంపుకు గురవుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి సభలో పేర్కొన్నారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు ఇదే విషయాన్ని అనేక సందర్భాల్లో సభ దృష్టికి తీసుకురావడం జరిగింది అయినప్పటికీ ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్య తీసుకోలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆక్వా కల్చర్ వచ్చే వృధా నీరు అంతటినీ వంటకాలువలోకి పెట్టడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని దాన్ని మురుగు కాలువలోకి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి సూచించారు. పొల్యూషన్ కంట్రోల్ చేసి ఇండస్ట్రీస్ పొల్యూషన్ అంత ఆ డెడికేటెడ్ డ్రైన్ ద్వారా బే ఆఫ్ బెంగాల్లోకి పంపడం ద్వారా రైతులను కాపాడవచ్చని పొల్యూషన్ కూడా కంట్రోల్ చేయవచ్చని సభా ముఖంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీసుకెళ్లడం జరిగింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**భారతీయ వెలుగు ప్రతి వీధి కూకట్పల్లి**
గాజుల రామారం లోని సత్య గౌరీ కన్వెన్షన్ హాల్లో గురువారం జరిగిన రాసాల వారి కుటుంబ సభ్యుల



వివాహ వేడుకలో మిత్రులు కృష్ణంరాజు ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులైన మహేష్ సహస్రలను అభినందించి, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఐశ్వర్య సంపదలతో ఆనందంగా కొనసాగాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
శుక్రవారం మార్చి 06, 2026

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సేవా కార్యక్రమాలు,పార్టీ సిద్ధాంతాలు నచ్చడం వల్లే పార్టీలో చేరికలు... ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు సమాజ సేవ కార్యక్రమాలు నచ్చడం వల్లే పలువురు తమ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని సైబరాబాద్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. కెపిహెచ్‌బి కాలనీ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు పవన్ నాయుడు ఆధ్వర్యంలో సైబరాబాద్ కార్పొరేషన్ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సమక్షంలో కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ గాయత్రి నగర్ డివిజన్ నుండి 31 మంది మహిళలు ఉద్యమి క్రియాశీలక సభ్యత్వంలో నమోదు చేసుకొని జనసేన పార్టీలోకి అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా
వారికి ప్రేమకుమార్ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ పవన్



కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు, సమాజ సేవ పట్ల ఆయనకున్న అంకితభావం అనేక మందిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, వారి భాగస్వామ్యం పార్టీ బలాన్ని మరింత పెంచుతుందని అన్నారు. జనసేన పార్టీ సామాన్య ప్రజల హక్కుల కోసం, పారదర్శక పాలన కోసం, యువత, మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన వివరించారు.



పార్టీలో చేరిన మహిళలు సమాజ సేవలో చురుకుగా పాల్గొని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కూకట్‌పల్లి జోన్ కో ఆర్డినేటర్లు మండలి దయాకర్, కొల్లా శంకర్, మండలి అనిల్, అడక్ కమిటీ సభ్యులు అనిత గాలి,వేముల మహేష్ ,పోలేబోయిన శ్రీనివాస్, రణదీప్ , యోగేష్ , జాల రవి, తుంగల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన ఈవో పెద్దిగారి శ్రీకాంత్



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన పెద్దిగారి శ్రీకాంత్ గురువారం కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా దేవాలయ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాలయ అభివృద్ధి నిర్వహణను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు అవసరమైన సహకారం అందించాలని శ్రీకాంత్ కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ఆలయ నిర్వహణ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# వడ్డేపల్లి ఇంటా అంబరాన్ని అంటిన హోలీ సంబురాలు...

– స్థానిక ప్రజలు మున్సిపల్ సిబ్బంది నాయకులతో కలిసి హోలీ వేడుకలు జరుపుకున్న వడ్డేపల్లి...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రంగుల హోలీ పర్వదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ముందుగా ఆయన కుటుంబ సభ్యులతో హోలీ నిర్వహించిన అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పారిశుద్ధ కార్మికులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.
ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ హోలీ పండుగ అనేది చెడు మీద మంచి సాధించిన



విజయానికి ప్రతీక అని, సమాజంలో సోదరభావం, ఐక్యత, ప్రేమాభిమానాలు మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.
రంగుల్లాంటి వైవిధ్యాలు ఉన్నా మనమంతా ఒక్కటే అన్న



భావనతో సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ, మిఠాయిలు పంచుకుంటూ సంతోషంగా వేడుకలను నిర్వహించారు.

# హైదరాబాద్‌లో మరో రియల్ మోసం ప్లాట్ల పేరుతో జనానికి కుచ్చుటోపీ

హైదరాబాద్ లో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల రూపాయలకు కుచ్చుటోపీ పెట్టింది త్రిపురా కన్‌స్ట్రక్షన్స్. దీంతో పోలీసులు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పసుపులేటి సుధాకర్ అతని భార్యను అరెస్ట్ చేశారు . మరోవైపు సుధాకర్ కూతురు అల్లుడు పరారీలో ఉన్నారు. నెల్లూరు జిల్లా కావలకు చెందిన పసుపులేటి సుధాకర్ ఐదవ తరగతి వరకే చదువుకున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ మేస్త్రిగా పని చేశాడు. నెల్లూరులో బతకలేక తెలంగాణకు మకాం మార్చాడు. ఇళ్ల నిర్మాణంలో కిటుకులు నేర్చుకున్నాడు.
అంచలంచలుగా ఎదిగాడు. త్రిపురా కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ పెట్టాడు. కోట్ల రూపాయలు కళ్ళరా చూశడు. కావలిలో 100 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేశాడు. డబ్బుకు కొదువ లేదు. కాబట్టి పొలిటీషియన్ కావాలనుకున్నాడు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల్లో పోటీకి చకచక పావులు కదిపాడు.
2019లో జనసేనలో చేరిన సుధాకర్ కావలి నియోజక వర్గం నుంచి పోటీ చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గెలవలేకపోయాడు. తిరిగి హైదరాబాద్ కు చేరుకొని కొద్ది రోజులు బీజెపీలో చేరాడు. తర్వాత కోట్ల రూపాయలు ఫండింగ్ చేస్తానంటూ టీడీపీ, వైసీపీ ముఖ్యనేతలతో లాబీయింగ్ చేశాడు. కానీ అవేవి పని చేయలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగితే డిపాజిట్ కూడా రాలేదు. 2019, 2024 ఎన్నికల్లో దాదాపు 150 కోట్ల రూపాయలు ఖర్చు చేశాడు సుధాకర్. అప్పటివరకు తాను సంపాదించిన దానితో పాటు ప్లాట్ల పేరుతో జనం నుంచి వసూలు చేసిన డబ్బును కూడా ఎన్నికలలో ఖర్చు పెట్టేసాడు. దీనితో ఇంకేముంది జనం ముందు దోషిగా నిలబడ్డాడు. పసుపులేటి సుధాకర్ పై గతంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ నయీంకి బినామిగా పని చేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాగే కొందరు ప్రముఖ రాజకీయ నేతలతో సన్నిహిత సంబంధాలను అడ్డం పెట్టుకొని త్రిపురా కన్‌స్ట్రక్షన్స్ కంపెనీని ఏర్పాటు చేశాడు. అయితే ప్లాట్ల విక్రయాల్లో జనం నెత్తిన కుచ్చుటేపి పెట్టేసాడు. దీంతో లబోదిబో అంటున్నారు బాధితులు.

# ప్రేకాస స్టూడియోలో సింగర్స్ కి బహుమతుల్ని అందజేసిన సినీ గేయ రచయిత చంద్రబోస్

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లిలోని ప్రేకాస స్టూడియోలో నిర్వహించిన పాటల పోటీల్లో గెలుపొందిన గాయకులకు ఆస్కార్ విన్నర్ సినీ గేయ రచయిత చంద్రబోస్, సింగర్ కొప్పోలు ప్రవీణ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ నేటి తరం యువత తెలుగు పాటలోని కమ్మదనాన్ని తమ గళంతో శ్రావ్యంగా ఆలపిస్తున్నారని అన్నారు. పాటల పోటీలో విజేతలు ముమ్ముందు మరిన్ని మంచి పాటలు పాడి శ్రోతల మన్ననల్ని అందుకోవాలని ఆకాంక్షించారు. పాటల పోటీలను నిర్వహించిన ప్రేకాస స్టూడియో నిర్వాహకులు కాశీ జొన్నవిత్తుల, సబిత మట్ల, ప్రేమ్ సాగర్ ఇర్లాలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పోటీలు తమలో ఉన్న నైపుణ్యాన్ని మరింత పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర



మీడియ సెల్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లును సన్మానించారు. ఇక్కడ స్టూడియోలో ఏర్పాటుచేసి గాయనీగాయకులకు అందుబాటులోకి తీసుకువచ్చారని చంద్రబోస్ తెలిపారు. ప్రేకాస నిర్వాహకులు నిర్వహించిన ప్రేకాస ఐకాన్ సింగింగ్ కాంపిటీషన్ సీజన్ వన్ కి జడ్జిగా ప్రవీణ్ కుమార్



కొప్పుల వ్యవహరించారు. ఫైనల్ రోజున ముఖ్య అతిథిగా ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ సాగర్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో వాతావరణ మార్పులు

## మూడో వారంలో పిడుగులతో కూడిన వర్షాలు

తెలంగాణలో మార్చి నెల చివరలో అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెదర్ మ్యాన్ వెల్లడించారు. ఈ నెల మధ్యలో అంటే 18, 19 తర్వాత ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. అయితే అప్పటివరకు ఎండలు ఇదేస్థాయిలో కొనసాగుతాయని వెదర్ మ్యాన్ చెప్పారు. ఈస్ట్ తెలంగాణ జిల్లాల్లో ఏకంగా 39 నుంచి 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. హైదరాబాద్‌లో 36 నుంచి 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించారు.

# ఉమ్మడి గోదావరిలో ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన నేడు రాజమండ్రికి చేరుకోనున్న కిశోర్ మక్వానా

జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా మార్చి 6వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు రానున్నారని కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకుని, ఓఎన్‌జీసీ అతిథి గృహంలో రాత్రి బస చేస్తారు. శనివారం ఉదయం 11:00 గంటలకు తూర్పు గోదావరి జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక అభివృద్ధి మరియు రక్షణాత్మక చర్యలపై కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ మరియు ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.
అనంతరం ధవళేశ్వరం వర్క్‌షాప్‌లో, ఓఎన్‌జీసీ ప్రాంగణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మరియు ఓ ఎన్ జి సి అధికారుల సమావేశంలో పాల్గొంటారు. తదుపరి వివిధ అధికారిక సమావేశాలు నిర్వహించి, దిండి (రాజోలు) ప్రాంతంలోని సామాజిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే రాత్రి విశ్రాంతి తీసుకుంటారు. ఆదివారం ఉదయం 11:00 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం ఎక్కడ నుంచి బయలుదేరి విజయవాడ చేరుకుని, విమానాశ్రయం నుండి ఎయిర్ ఇండియా విమానం ద్వారా న్యూ ఢిల్లీకి వెళతారు. జిల్లా స్థాయి అధికారులతో మార్చి 7వ శనివారం ఉదయం జరిగే సమీక్షా సమావేశం స్థానిక కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించ బడుతుందని, అధికారులు ఉదయం 10.30 గంటలకి సంబంధిత నివేదికలతో సమావేశం కు హజరు కావాలని, జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, అమలులో ఉన్న పథకాలు, సమస్యల పరిష్కారం మరియు రక్షణాత్మక చర్యల అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎస్.కె. జియాజుద్దీన్ తెలిపారు.

# నంద్యాల జిల్లాలో స్కూళ్లల్లో శక్తి టీమ్ ప్రచారం

## – బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై వివరణ

నంద్యాల జిల్లా వ్యాప్తంగా గురువారం అన్నీ స్కూళ్లలో, కాలేజీల్లో మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది జిల్లా పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల చిన్మయ మిషన్ విద్యాలయ హై స్కూల్ నందు విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి, వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా వివరించారు. మీ తల్లిదండ్రులకు శక్తి యాప్ గురించి తెలియజేసి వారి సెల్ ఫోన్ లలో రిజిస్టేషన్ చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, మహిళలు,చిన్నపిల్లలపై జరిగే నేరాలగురించి అవగాహన కల్పించి వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి వివరించారు. ఆపద సమయంలో అమ్మాయిలు శక్తి యాప్ నంబర్ 7993485111 కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని శక్తి టీం బృందాలు తెలిపారు. నంద్యాల జిల్లాలో గల వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీముల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన 112/100 గురించి తెలిపారు. మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

# వెలిగొండ శంకుస్థాపనకు 30 ఏళ్లు

**– అనేక ఆరణాలతో ఇప్పటికీ పూర్తి కాని ప్రాజెక్ట్**
**– తానే శంకుస్థాపన చేసినట్లు చంద్రబాబు వెల్లడి**
**– మళ్లీ తానే పూర్తి చేస్తానంటూ ఎక్స్ వేదికగా ప్రకటన**

వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి నేటికి 30 ఏళ్లు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కీలక ప్రకటన చేశారు. 30 ఏళ్ల క్రితం 1996 మార్చి 5న తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన రోజును గుర్తుచేస్తూ.. ఇప్పుడు పనులను పూర్తి చేసి నీటిని అందించే అవకాశం తనకే వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 1996 మార్చి 5.... ఆ రోజు తనకు ఇంకా గుర్తుందన్నారు సీఎం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతాల్లో తీవ్రమైన తాగు, సాగునీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతుంటే.. వారి కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం తొలి అడుగు వేశామని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం,
నెల్లూరు, కడప జిల్లాల్లో 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో.. జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని వినియోగించుకునే ఆలోచనతో 30 ఏళ్ల క్రితం ఇదే రోజున అంటే 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తాను వెలిగొండ ప్రాజెక్టుకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. అనేక కారణాలతో తరువాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలైన వెలిగొండ పనులను మళ్లీ 2014-19 మధ్య వేగవంతం చేశామన్నారు సీఎం. ప్రాజెక్ట్ కోసం రూ.1,414 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం పేరుతో ప్రజలను మోసం చేసి నవ్వులపాలు అయ్యిందని సీఎం అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. రూ.140 కోట్లతో పెండింగ్ బిల్లులు క్లియర్ చేశామని, రూ.585 కోట్లు నిర్మాణంపై ఖర్చు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని అన్నారు .రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది జులై నాటికి తొలి ఫేజ్ పనులు పూర్తి చేసి వెలిగొండకు కృష్ణా నీళ్లు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 2027-28 నాటికి ఫేజ్-2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. దశాబ్దాల కలను నిజం చేసి, కరువు ప్రాంతంలో ప్రతీ ఎకరానికి నీళ్లిచ్చి రైతన్న జీవితాలు మారుస్తామని.. హార్టికల్చర్ సాగుతో జీవన ప్రమాణాలు పెంచుతామని చెప్పారు. 'వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే' అని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

# అభివృద్ధికి నోచుకోని స్వయంభు శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి

కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఉమ్మడి మండలం ప్రస్తుతం ఇల్లందకుంట మండలం రాజు పల్లి మల్లన్న పల్లి గ్రామాలలో స్వయంభు వెలసిన శ్రీ గట్టు మల్లన్న స్వామి దేవాలయం అభివృద్ధి కీ ఆమడ దూరంలో ఉంది

– స్వామి వారి పాదముద్రలతో కూడిన ఆనవాళ్లు

–ప్రతి సంవత్సరం ఉగాది పండుగ ముందు ఆదివారము కొనసాగుతున్న జాతర

–మర్చి 15– 2026– అదివారం రోజున జాతర నాడు స్వామివారికి పెద్దపట్నం–కళ్యాణ మహోత్సవం–అగ్నిగుండాలు

ఈనెల న కొనసాగనున్న జాతర

–జాతర నాడు స్వామివారికి పట్నాలు బోనాలు సమర్పిస్తున్న భక్తులు

ఆలయ కమిటీ ఆధ్వర్యంలోనే జాతర ఏర్పాట్లు

– ఈ దేవాలయానికి వెళ్లడానికి దారి సరిగా లేక ఇబ్బంది పడుతున్న భక్తులు–ఈ గుడిని ఎండోమెంట్లో చేర్చుకోవాలని భక్తుల డిమాండ్

రాచపల్లి–మల్లన్నపల్లి గ్రామాలలో కొలువైన స్వయంభు శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవాలయం భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంలా కీర్తించే బడుతుంది. గట్టు దేవుడు అంటేనే వరాలు కురిపించే స్వచ్ఛమైన దేవుడు. స్వయంగా గట్టు మల్లన్న స్వామి వారు పాదం మోపి వెలసిన ప్రాంతంగా మల్లన్న పల్లి మల్లికార్జున స్వామిగా వెల్చారు ఈ ప్రదేశం అభివృద్ధికి నోచుకోక అరకొర సౌకర్యాలతో సరైన దారి లేక కేవలము నామమాత్ర కమిటీ సభ్యుల నిర్వహణలో దాతల సహాయంతో నడుస్తుంది.

**జాతర నాటి విశేషాలు**

ప్రతి సంవత్సరం ఉగాది పండుగ ముందు ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర నిర్వహించ బడుతుంది. శుక్రవారం ఉత్సవ విగ్రహాలకు కాళేశ్వరంలో గంగ స్నానం గావించి, శనివారం స్వామివార్లను రాచపల్లి మల్లన్నపల్లి మీదుగా ఊరేగింపుతో ఆలయ ప్రాంగణానికి తీసుకువస్తారు. తదనంతరం స్వామి వారికి మైలపోలు





కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం స్వామివార్లకు రుద్రాభిషేకం గావించి అలంకరణ అనంతరం ప్రధాన ఒగ్గు పూజారులు మద్దూరి వంశస్థులు పెద్ద పట్నం వేసి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపిస్తారు. సాయంత్ర సమయంలో అగ్నిగుండ కార్యక్రమాన్ని జరిపించడంతో తంతు ముగుస్తుంది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు మొదటగా స్వామివారికి చిన్న పట్నం బోనాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకుంటారు. ఆలయ పూజారులుగా భాషవేణ వంశస్థులు వ్యవహరిస్తూ దర్శనానికి వచ్చే భక్తుల కోరిక మేరకు స్వామివారికి పూజా కార్యక్రమాలను జరిపించి తీర్థప్రసాదాలను అందజేస్తారు.

ఆలయానికి సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు స్వయంభు శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. కమిటీ సభ్యులు గ్రామస్తులు చెప్పిన ప్రకారం ఆలయానికి నాగంపేట రోడ్డు మార్గంలో మజీద్ పక్కన ఈదుల మీదుగా ముప్పారం గుట్ట వరకు పాత నక్ష ప్రకారం ఒక గొలుసు పెట్టు (33 ఫీట్) దారి ఉందని, కానీ దానిని కొందరు కబ్జా చేశారని ఆరోపణలు చేస్తున్నారు. వారి కబంధహస్తాల నుంచి ఆలయ కమిటీ చొరవ తీసుకుని, బంధ విముక్తి గావించి స్వామి వారి గుడి వద్దకు పాత నక్ష ఆధారంగా సర్వే జరిపించి సీసీ రోడ్డును ఏర్పాటు.

**చేయవలసిందిగా భక్తులు కోరుకుంటున్నారు.**

**ఆలయ కమిటీ ఏమి చేస్తున్నట్లు??**

శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామికి ప్రతి సంవత్సరం ఉగాది ముందు ఆదివారం నిర్వహించే జాతరకు గంగపట్నం మొదలుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు, పెద్దపట్నం, అన్నదాన ప్రసాదం వరకు అందరూ దాతలే, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల నుండి పట్నానికి ఆలయ అభివృద్ధికి కొంత నిర్దిష్ట రుసుమును వసూలు చేస్తూ ఆ వివరాలను, హుండీ ద్వారా వచ్చేటువంటి ఆదాయాన్ని బహిర్గతం చేయకపోవడం కొంత విమర్శలకు దారి తీస్తుంది. ఆలయ కమిటీ వారు చిత్తశుద్ధితో ఒక లక్ష్యసాధనతో తమ సొంత డబ్బులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ జాతర సమయంలో వచ్చే ఆదాయాన్ని భక్తుల సమక్షంలో లెక్కించి వివరాలను బహిర్గతం చేయకపోవడం పట్ల కొందరు అనుమానాలను నివృత్తి చేస్తున్నారు. వారి అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత కూడా ఆలయ కమిటీ వారిదే?? అలాగే స్వయంభు శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని ఎండోమెంట్లో చేర్పించి, స్వామివారికి నిత్యం ధూప దీప నైవేద్యాలతో పూజలు అందుకునేలా చేసి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని భక్తులు కోరుకుంటున్నారు.

## ఇంటర్‌లో మాల్ ప్రాక్టీస్‌కు ఐదుగురు పట్టివేత

రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి . గురువారం ఇంటర్ మొదటి సంవత్సరం జ్యూలజీ , హిస్టరీ పరీక్షలు జరిగాయి . ఈ పరీక్షలో 5 గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడ్డారు. పెద్దపల్లి జిల్లాలో ముగ్గురు, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఒక్కొక్కరు చొప్పున పట్టుబడ్డారని అధికారులు వివరించారు. గురువారం నాటి పరీక్షలో మొత్తం 4,29,600 మంది విద్యార్థులకు గాను 4,17,656 మంది హాజరయ్యారు. 11,944 మంది గైర్హాజరయ్యారని పరీక్షల అధికారులు వివరించారు.

## నిర్మాణ భవనం వద్ద ప్రమాదం

**– కర్రలు కూలి కిందపడ్డ ముగ్గురు మృతి**

హైదరాబాద్ నగరంలోని టోలిచౌకిలో ఘోర ప్రమాదం జరిగింది. అల్ హస్నాత్ కాలనీలో భవన నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన గోవా కర్రలు కూలిపోవడంతో పై నుంచి కిందపడి ముగ్గురు కార్మికులు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నూతన భవనానికి గోవా కర్రలు కట్టి వాటిపై నిలబడి పనులు చేస్తుండగా ఒక్కసారిగా కట్టెలు కూలడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడ్డ వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అర్జున్ టెండూల్కర్ వివాహం

**– హాజరైన లోకేశ్,బ్రాహ్మణి దంపతులు**

మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. వీరిని సచిన్ టెండూల్కర్ కుటుంబం సాదరంగా స్వాగతించింది. అనంతరం.. ఈ కార్యక్రమానికి హాజరైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో లోకేశ్, బ్రాహ్మణిలు మాట్లాడారు. వివాహ వేడుకలో పాల్గొనడం కోసం లోకేశ్ దంపతులు గురువారం ఉదయం ముంబైకి బయల్దేరి వెళ్లారు.

ఈ సందర్భంగా నారా లోకేశ్ దంపతులు నవ వధూవరులైన అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌లను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కలిసి ఈ వేడుకను మరింత వైభవంగా మార్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అర్జున్ –సానియాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు.

# శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ ఈటల







**(భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక)**

వీణవంక మండలం, మామిడాలపల్లి గ్రామంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన ఎంపీ కి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ ప్రత్యేక పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు హుజూరాబాద్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, బీజేపీ నాయకులు చొప్పరి వేణు, ఎర్రబెల్లి సంపత్ రావు, పెద్ది మల్లారెడ్డి, రాజారామ్ గౌడ్, కళ్లేపు సదాశివ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్

**(భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట)**

జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ప్రశాంత్ కుమార్ హాజరై ఏఐ ల్యాబ్‌ను ప్రారంభించారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మొదటి ఏఐ ల్యాబ్ కావడం విశేషం అన్నారు. అనంతరం కబ్ కోడర్ సీఈఓ తిరుపతి నాయుడు విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) యొక్క ఉపయోగాలు, భవిష్యత్తులో దాని ప్రాధాన్యం మరియు సాంకేతిక





రంగంలో ఉన్న అవకాశాల గురించి వివరంగా తెలియజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి అవకాశాలను సాధించగలరని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కరస్పాండెంట్ సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రకాశవంతమైన భవిష్యత్తు కోసం ఈ ఏఐ ల్యాబ్ ను ప్రారంభించామని తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెలిగొండ శంకుస్థాపనకు 30 ఏళ్లు

**– అనేక ఆరణాలతో ఇప్పటికీ పూర్తి కాని ప్రాజెక్ట్**
**– తానే శంకుస్థాపన చేసినట్లు చంద్రబాబు వెల్లడి**
**– మళ్లీ తానే పూర్తి చేస్తానంటూ ఎక్స్ వేదికగా ప్రకటన**

వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి నేటికి 30 ఏళ్లు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కీలక ప్రకటన చేశారు. 30 ఏళ్ల క్రితం 1996 మార్చి 5న తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన రోజును గుర్తుచేస్తూ.. ఇప్పుడు పనులను పూర్తి చేసి నీటిని అందించే అవకాశం తనకే వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 1996 మార్చి 5.... ఆ రోజు తనకు ఇంకా గుర్తుందన్నారు సీఎం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతాల్లో తీవ్రమైన తాగు, సాగునీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతుంటే.. వారి కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం తొలి అడుగు వేశామని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో.. జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని వినియోగించుకునే ఆలోచనతో 30 ఏళ్ల క్రితం ఇదే రోజున అంటే 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తాను వెలిగొండ ప్రాజెక్టుకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. అనేక కారణాలతో తరువాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలైన వెలిగొండ పనులను మళ్లీ 2014–19 మధ్య వేగవంతం చేశామన్నారు సీఎం. ప్రాజెక్ట్ కోసం రూ.1,414 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం పేరుతో ప్రజలను మోసం చేసి నవ్వులపాలు అయ్యిందని సీఎం అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. రూ.140 కోట్లతో పెండింగ్ బిల్లులు క్లియర్ చేశామని, రూ.585 కోట్లు నిర్మాణంపై ఖర్చు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని అన్నారు .రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది జులై నాటికి తొలి ఫేజ్ పనులు పూర్తి చేసి వెలిగొండకు కృష్ణా నీళ్లు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 2027–28 నాటికి ఫేజ్–2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. దశాబ్దాల కలను నిజం చేసి, కరువు ప్రాంతంలో ప్రతీ ఎకరానికి నీళ్లిచ్చి రైతన్న జీవితాలు మారుస్తామని.. హార్టికల్చర్ సాగుతో జీవన ప్రమాణాలు పెంచుతామని చెప్పారు. 'వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే' అని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

## దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

**– రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు**
**– 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు**
**– ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం**
**– కటుఉంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం**
**– పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి**
**– అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు**

జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు.

## అర్జున్ టెండూల్కర్ వివాహం హాజరైన లోకేశ్,బ్రాహ్మణి దంపతులు

మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. వీరిని సచిన్ టెండూల్కర్ కుటుంబం సాదరంగా స్వాగతించింది. అనంతరం.. ఈ కార్యక్రమానికి హాజరైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో లోకేశ్, బ్రాహ్మణిలు మాట్లాడారు. వివాహ వేడుకలో పాల్గొనడం కోసం లోకేశ్ దంపతులు గురువారం ఉదయం ముంబైకి బయల్దేరి వెళ్లారు.

ఈ సందర్భంగా నారా లోకేశ్ దంపతులు నవ వధూవరులైన అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌లను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కలిసి ఈ వేడుకను మరింత వైభవంగా మార్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అర్జున్ –సానియాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు.

## ఇంటర్‌లో మాల్ ప్రాక్టీస్‌కు ఐదుగురు పట్టివేత

రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి . గురువారం ఇంటర్ మొదటి సంవత్సరం జ్యూలజీ , హిస్టరీ పరీక్షలు జరిగాయి . ఈ పరీక్షలో 5 గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడ్డారు. పెద్దపల్లి జిల్లాలో ముగ్గురు, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఒక్కొక్కరు చొప్పున పట్టుబడ్డారని అధికారులు వివరించారు. గురువారం నాటి పరీక్షలో మొత్తం 4,29,600 మంది విద్యార్థులకు గాను 4,17,656 మంది హాజరయ్యారు. 11,944 మంది గైర్హాజరయ్యారని పరీక్షల అధికారులు వివరించారు.

## సామూహిక అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్



**(భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అన్నప్రాసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరయ్యారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... అంగన్వాడీ కేంద్రల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ పోషకాహార లోపాన్ని నివారించడానికి శిశువులకు సరైన పోషకాలు అందేలా చూసుకోవడంతో పాటు ప్రత్యేకంగా తల్లిపాల నుండి పరిపూరకరమైన దాణాకు మారడాన్ని అంగన్వాడీ కేంద్రల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం లభిస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ చుంచూ రమాదేవి మొలుగు ప్రణీత మరియు అంగన్వాడీ టీచర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు...

# సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఆధునిక సాంకేతికతతో (ఏ ఐ ) ల్యాబ్ క్లాస్‌ల ప్రారంభం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 5**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఆధునిక సాంకేతికతతో (ఏ ఐ ) ల్యాబ్ క్లాస్‌ల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ల్యాబ్‌ను ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు కూడా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం చాలా అవసరమని తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ -- ఏ ఐ ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్తులో ప్రతి రంగంలో కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. అలాంటి పరిజ్ఞానాన్ని చిన్నప్పటి నుంచే విద్యార్థులకు పరిచయం చేస్తూ, వారి ప్రతిభను పెంపొందించేందుకు సెయింట్ జోసెఫ్ పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానంతోనే కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా(ఏ ఐ )ల్యాబ్‌లు విద్యార్థుల్లో సృజనాత్మకతను, విశ్లేషణాత్మక ఆలోచనను,





సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.
అలాగే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని తమ గురువులకు, తల్లిదండ్రులకు, తమ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. గురువులు అందించే విద్య, తల్లిదండ్రులు అందించే మార్గదర్శకత్వం జీవితంలో ఎంతో ముఖ్యమని, వాటిని గౌరవిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.ఇలాంటి ఆధునిక సదుపాయాలను విద్యార్థులకు అందించేందుకు ముందుకు వచ్చిన సెయింట్ జోసెఫ్ పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా మరిన్ని సాంకేతిక కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల యాజమాన్య సభ్యులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిన్నారుల భవిష్యత్తుకు పునాది అంగన్వాడీ కేంద్రాలు

**-అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి- సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి**



**భారతీయ వెలుగు- భీమదేవరపల్లి**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంగన్వాడి ఆరవ సెంటర్ లో పోషకాహారాన్ని స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేసేది అంగన్వాడి కేంద్రాలేనని అన్నారు. అంగన్వాడి కేంద్రాలు అందించే కోడిగుడ్లు, బాలామృతం, పిండి పదార్థాలు, సమతుల్య భోజనాలను గర్భవతులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు అందించే పోషకాహారంతో చిన్నారుల ఎదుగుదలకు ఉపయోగపడుతూ ప్రాథమిక పాఠశాలలో చేరే నాటికి శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ చుంచు రజిత, ఆయా పుల్ల స్వరూప, ఆశా కార్యకర్త రజిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులుబండారి గంగాధర్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చి 4**



మెదక్ జిల్లానర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలంలో గురువారం నాడు శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వం జి మహారాజు వారి 82వ జన్మదినం పురస్కరించుకొని. గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి షిరిడి సాయిబాబా దేవాలయంలో అంగరంగ వైభవంగా స్వామీజీ పంచయతనం. పాదాభిషేకం. అష్టోత్తర అర్చనలు. ప్రత్యేక హారతులు నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ దత్తాత్రేయ స్వామివారిని సాయిబాబాని దర్శించుకోవడం జరిగింది. అనంతరంవివాహశుభకార్యం మేడ్చల్ ఉమామహేశ్వరి ఫంక్షన్ హాల్ లో బంధుమిత్రు లుకర్మకొండ ప్రియాంక గణేష్ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

# మియాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్: 12.6 గ్రాముల డ్రగ్ స్వాధీనం

**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి**
మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత వీణహీూ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామని మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిన్న మధ్యాహ్నం (మార్చి 3వ) తేదీ విశ్వంభర కాలనీ పార్క్ సమీపంలో ఒక వోక్స్ వ్యాగన్ కారులో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మియాపూర్ పోలీస్, మాదాపూర్ ఎస్ఓటి బృందం మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో అక్కడికి చేరుకుని సదరు వాహనాన్ని తనిఖీ చేశారు.
పోలీసులను గమనించి నిందితులు పారిపోయే ప్రయత్నం చేయగా, వారిని చేజ్ చేసి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామన్నారు. వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, కార్ డ్యాష్ బోర్డ్‌లోని జిప్‌లాక్ కవర్‌లో తెల్లటి క్రిస్టలైన్ పదార్థం లభ్యమైందన్నారు. డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది 12.6 గ్రాముల MDMAగా నిర్ధారణ అయిందని తెలిపారు. నిందితులు బేరి హనుమంతు (27), భూమని మహేష్ (26), కాసం ఆదర్శ్ (28)లను అరెస్ట్ చేసి విచారించగా, వారు బెంగళూరు నుంచి ఈ డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక లాభాలకు విక్రయిస్తున్నట్లు




అంగీకరించారు. నిందితుల నుంచి డ్రగ్స్‌తో పాటు, ఒక వోక్స్ వ్యాగన్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.
?ప్రస్తుతం నిందితులపై చీణూూ చట్టం కింద కేసు నమోదు చేసి, ఈ డ్రగ్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కుకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించామన్నారు.
డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను నాశనం చేస్తోందన్నారు.
మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగం గురించి మీకు ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# బడుగు బలహీన వర్గాల మహనీయుడు బుర్ర కొండయ్య

**- ఎలిగేడు గ్రామ ఉపసర్పంచ్ ముంజం నరేష్**



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 4**
బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన బుర్ర కొండయ్య మహనీయుడని ఎలిగేడు గ్రామ ఉపసర్పంచ్ ముంజం నరేష్ అన్నారు. గురువారం బుర్ర కొండయ్య రెండో వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ. గీత కార్మికుల హక్కుల సాధనకు, నిరుపేద ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన బుర్ర కొండయ్య ఈ ప్రాంత ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని నిస్సి క్రిస్టన ఎలిగేడు ప్రభుత్వ పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ అడ్డగుంట తిరుపతి గౌడ్, పలు సంఘాల నాయకులు కవ్వంపల్లి నారాయణ, సంపత్, నరేందర్, కేక్కర్ల చందు గౌడ్, పురుషోత్తం అజయ్ గౌడ్, తాటి పెల్లి సతీష్ బాబు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రాసన కార్యక్రమం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 5**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేయించి ఆశీర్వదించారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. చిన్నారుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ పోషకాహార లోపాన్ని నివారించేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా పెరిగేందుకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు అత్యంత అవసరమని, ఆ తరువాత సరైన సమయంలో పరిపూరక ఆహారాన్ని అందించడం ద్వారా పిల్లలకు కావలసిన పోషకాలు అందుతాయని




వివరించారు.
అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలు, గుడ్లు, బలవర్ధక ఆహారం, ఇతర పోషకాహార పదార్థాలు అందించడం ద్వారా వారి శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల పిల్లలకు కూడా సమానంగా పోషకాహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం, శుభ్రత, సరైన ఆహార అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.
చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అని, ఆరోగ్యవంతమైన పిల్లలు ఉన్నప్పుడు మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందని చైర్మన్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే ఆరోగ్య పరీక్షలు, టీకాలు, పోషకాహార పంపిణీ కార్యక్రమాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అంగన్వాడీ సిబ్బంది చిన్నారుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని వారిని అభినందించారు.
ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ చుంచు రమాదేవి, కౌన్సిలర్ మొలుగు ప్రణీత, అంగన్వాడీ టీచర్ మరియు సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేసి వారికి ఆశీర్వాదాలు అందజేశారు. కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా మరియు విజయవంతంగా జరిగింది.

# ఉమ్మడి మెదక్ జిల్లా కల్లు గీత ఉద్యమ నిర్మాత చెన్నగౌడ్ ఐదవ వర్ధంతి

- ఆయన స్ఫూర్తితో వృత్తి రక్షణ కోసం పోరాడుదాం
- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్



**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
ఉమ్మడి మెదక్ జిల్లా కల్లుగీత ఉద్యమ నిర్మాత కీర్తిశేషులు చెన్న గౌడ్ ఐదవ వర్ధంతి సందర్భంగా గురువారం సంగారెడ్డి లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రామ గ్రామం తిరుగుతూ కల్లుగీత కార్మిక సంఘం నిర్మించడం కోసం గీతా కార్మికులను సమీకరించి ఉద్యమాలు చేపట్టి వారి హక్కుల కోసం పేదల పక్షాన ప్రజల పక్షాన నిరంతరం పోరాడిన నాయకులు చేన్నగౌడ్ అని కొనియాడారు.




ఆయన స్ఫూర్తితో కల్లుగీత వృత్తి రక్షణ కోసం గీతా కార్మికుల ఉపాధి కోసం నిరంతరం పోరాడుతామని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత వృత్తి సంక్షేమం కోసం 5000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా నాయకులు రవీందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చెన్నాగౌడ్, సత్యా గౌడ్, నాగేష్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయంలో శివకళ్యాణ మహోత్సవాలకు శ్రీకారం

**» నేడు కళ్యాణం, ఈనెల 8న రథోత్సవం**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శివకళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం అర్చకులు, వేద పండితులు స్వస్తి పుణ్యాహవాచనం, అంకురార్పణ, దేవతా ఆహ్వానం, చండీ ప్రతిష్ఠ వంటి పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాల్లో



భాగంగా శుక్రవారం ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం



రథోత్సవం, సోమవారం అవబృతంతో మహోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి యాగశాలను సందర్శించి అర్చకులు, వేద పండితులకు వర్ని సమర్పించారు.

## రసాయన శాస్త్ర ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 4**

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల కరీంనగర్ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హైదరాబాదులోని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో పనిచేయటకు క్యాంపస్ డ్రైవ్ టి ఎస్ కే సి సహకారంతో నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ రేల్ల సంజీవ్, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్, డ్రగ్ డ్రగ్ ఇండస్ట్రీ అధికారులు మన్మధ రెడ్డి, డివిపి రాజ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ఔషధాల కంపెనీలలో మంచి సదుపాయాలు ఉన్నాయని ఉద్యోగులుగా చేరి పరిశోధనల వైపు ఉన్నత చదువులను చదువుతూ ఉత్తమంగా ఎదుగుదలకు అవకాశాలు ఉంటాయని తెలియజేస్తూ, పాల్గొన్న విద్యార్థులకు రాత పరీక్ష , ఇంటర్వ్యూలు నిర్వహించి దాదాపుగా 18 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర ఉపన్యాసకులు పి. రాజేష్, ఏ శంకరయ్య, డాక్టర్ కే సునీత, ఐ గోపి ,ఆఫీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నిరుపేద మైనారిటీ సోదరులకు అండగా భరోసా

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 05:**



రామగుండం లోని 29వ డివిజన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ లింగాపూర్ గ్రామంలోని నిరుపేద మైనార్టీ సోదర కుటుంబాలకు సంఘ సేవకులు పల్లికొండ రాజేష్ ఆధ్వర్యంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా నిత్యావసర వస్తువులతో పాటు రంజాన్ తోఫాను పలువురు పుర ప్రముఖుల మధ్య అందజేశారు. అనంతరం పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ నిరుపేద మైనార్టీ సోదరులైన లింగాపూర్, హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పలు కుటుంబాలకు మా భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా రంజాన్ తోఫాతో పాటు నిత్యవసర వస్తువులు అందజేయడం చాలా ఆనందంగా ఉందని, నియమ నిష్ఠలతో ఉపవాస దీక్ష చేపట్టిన మైనార్టీలందరూ సుభిక్షంగా జీవించాలని అల్లా దయ అందరి పైన ఉండాలని నిస్సాహయులు ఎక్కడ ఉన్నా అక్కడికి భరోసా సంస్థ సేవలు అందుతున్నాయన్నారు. ఆ అల్లా దయవల్ల భరోసా సంస్థకు మరిన్ని విరాళాలు సమకూరితే మరింత మందికి ఉపయోగకరంగా ఉంటుందని, అల్లా దయ అందరిపై ఉండాలని కోరుకుంటూ ఇంత మంచి కార్యక్రమానికి పిలవగానే విచ్చేసిన పల్లికొండ నరేష్ జెసి, అఫ్జల్ బాయ్, సర్వర్ పాషా, రఫిక్ భాయ్, గట్టు శ్రీను, మనోజ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వేములవాడలో లాడ్జిలపై పోలీసుల నిఘా

- » నిర్వాహకులకు కఠిన హెచ్చరికలు
- » అతిథుల పూర్తి వివరాలు తప్పనిసరి
- » టౌన్ సిఐ బి.వీరప్రసాద్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ లాడ్జిలు, గెస్ట్ హౌస్‌ల నిర్వహణపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. గురువారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో పట్టణ సీఐ బి. వీరప్రసాద్ లాడ్జ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాడ్జిలలో బస చేసే అతిథుల పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి, ఆధార్ వంటి గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రికార్డులను భద్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే 18 సంవత్సరాల లోపు మైనర్లకు తల్లిదండ్రులు లేకుండా గదులు ఇవ్వకూడదని, లాడ్జ్ ప్రాంగణంలో మద్యపానం నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రామ్మోహన్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జనగామ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి..

**– ఆర్జీ 1 జిఎంకు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ ఆవుల తోకల శ్యామని**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 05:**



రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ సింగరేణి ప్రభావిత గ్రామమైన జనగామ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని 6వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల తోకల శ్యామని రమేష్ కోరారు. ఈ మేరకు గురువారం అర్జీ 1 జిఎం లలిత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కంపెనీకి జనగామ గ్రామం సర్వం ఇచ్చి నేడు అభివృద్ధి పేరిట గాని నిరుద్యోగం పేరిట ఆడుకొని ఉద్యమాలు చేసే పరిస్థితి ఉందన్నారు. ఇటు రామగుండం కార్పొరేషన్ లో గాని.. ఇటు రామగుండం ఏరియా 1 సింగరేణి కంపెనీకి ఎక్కువ భూ భాగం ఇచ్చిందన్నారు. గ్రామంలో ఉన్న యువతకు ఉద్యోగాలు, ఆర్ఓ ప్లాంట్ పునరుద్ధరణ, క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్, చుట్టూ ప్రహరీ గోడ,
ఊరచెరువు కట్ట వేడెల్పు, కట్ట పొడువు మెటల్ రోడ్డు, స్మశాన వాటికలో షెడ్ నిర్మాణం, మహిళా సంఘం భవనం, సింగరేణి స్థలం కేటాయించుట, ప్రభుత్వ దవాఖానలో మట్టి పోయటం,
దోభి ఘాట్, ఎల్లమ్మ దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, గ్రామంలో ఉన్న సోలార్ లైట్స్ మెంటనేన్స్, కొత్త సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలవేనా రవీందర్, జనగామ మహేందర్, ఆర్కే నేత, ఊదరి రవీందర్, గుండెబోయిన సదన్ కుమార్, అర్కూటీ రాజయ్య, డా. గంజి చక్రపాణి, సిద్ద తిరుపతి, నీలి తిరుపతి, అరెళ్ల రవితేజ, జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అండ్ హెల్త్ , పశుసంవర్ధక,ట్రెజరీ శాఖల్లో జోరుగా టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 4**

తెలంగాణ ఎన్జీవో సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. మెడికల్ అండ్ హెల్త్, పశుసంవర్ధక , జిల్లా ట్రెజరీ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది.

మెడికల్ అండ్ హెల్త్ శాఖ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యోగి నాయకులు గోవిందపతి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, పాండు, ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనలో తెలంగాణ ఎన్జీవో సంఘం ఎప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. సభ్యత్వం అంటే కేవలం డబ్బులు కాదు, అది సంఘానికి పునాది రాళ్లను సమీకరించడం, ప్రశ్నించే పోరాట యోధులను ఒకే వేదికపైకి తీసుకురావడం అని పేర్కొన్నారు.




మెడికల్ అండ్ హెల్త్ శాఖ ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి జవాబుదారీతనంతో సేవలు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. హెల్త్ ఎమర్జెన్సీ సమయంలో యుద్ధంలో సైనికుల్లా తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్నారని ప్రశంసించారు.

అదేవిధంగా పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు నోరులేని మూగజీవాలకు సేవ చేస్తూ సమాజానికి కీలక సేవలు అందిస్తున్నారని అన్నారు. పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గిరిధర్ రావు, కమలాకర్, అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

జిల్లా ట్రెజరీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, కొండయ్య, శశి, మహేందర్, రాధా లక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జేడీ నల్ల లింగారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, టీఎన్జీవోల జిల్లా నాయకులు సంగ్యం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్, సర్దార్ అరవింద్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వరరావు, అలాగే ఉద్యోగులు రాజేష్, హైమావతి, హరిప్రియ, జగన్ గౌడ్, విజయలక్ష్మి, తోటరాజు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగ విద్యార్థులకు టవల్స్ పంపిణీ కుమార్తె జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 5**

జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్‌లో ఉన్న సాయి సదన్ ఆశ్రమంలో నివసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు నాగంపేట గ్రామానికి చెందిన మాదూరి జగదీశ్వర్--సరళ దంపతులు సేవా కార్యక్రమం నిర్వహించారు. తమ కీర్తిశేషులైన కుమార్తె కుమారి మాదూరి సంతోషి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ఆశ్రమంలోని దివ్యాంగ విద్యార్థులందరికీ టవల్స్, స్వీట్స్, బిస్కెట్లు పంపిణీ చేయడంతో పాటు ఒక పూట భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మాదూరి జగదీశ్వర్ మాట్లాడుతూ, తమ కుమార్తె సంతోషి దివ్యాంగ విద్యార్థిని అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జీవించేదని గుర్తుచేశారు. “ఆమె మా ఇంటి మహాలక్ష్మి



లాంటిది. మా జీవితాల్లో ఎంతో ఆనందాన్ని నింపింది. ఆమె లేకపోవడం మా కుటుంబానికి తీరని లోటు. అయితే ఆమె జ్ఞాపకార్థంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా కొంత ఆత్మసంతృప్తి కలుగుతోంది” అని భావోద్వేగంగా తెలిపారు.

దివ్యాంగ పిల్లల పట్ల తమకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, భవిష్యత్తులో కూడా ఆశ్రమంలో ఉన్న పిల్లలకు అవసరమైన సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని మాదూరి జగదీశ్వర్--సరళ దంపతులు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

ఈ సేవా కార్యక్రమానికి ఆశ్రమంలోని విద్యార్థులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించి దివ్యాంగ పిల్లల ముఖాల్లో ఆనందాన్ని నింపిన మాదూరి జగదీశ్వర్--సరళ దంపతులకు ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మరియు పేరెంట్స్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమం సందర్భంగా ఆశ్రమంలోని విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# కష్టంతో కాదు ఇష్టంతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని మార్చి 5**

**పదో తరగతి విద్యార్థులకు దిశనిర్దేశం చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్**

మంథని, మార్చి 5: కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం బాలికల ఉన్నత పాఠశాలలో ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని, జీవితంలో ఏదైనా సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు



వెళ్లాలని సూచించారు. జీవితంలో లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించేలా ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్నాయని, గురువులు బోధించినటువంటి విద్యను ఒక క్రమ పద్ధతిలో నేర్చుకొని పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని ధార్మిక యూత్ అసోసియేషన్ మాదిరి సేవా కార్యక్రమాలు చేపట్టేలా ఎదగాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏల్పుల వేణు, బాలికలు ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం భరత్ రెడ్డి, ధార్మిక యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సాయి విశాల్, ప్రధాన కార్యదర్శి ఆకాష్, జాయింట్ సెక్రెటరీ ప్రకాష్, సభ్యులు రిత్విక్, రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, గౌస్ ఖాన్, మనోజ్, ఓం ప్రకాష్, పవన్, ఆదిత్య, సాయి కృష్ణ, అరుణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కర ఘాటులను పరిశీలించిన మేయర్ మహంకాళి స్వామి

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 05:**

వచ్చే సంవత్సరం జూన్ లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకొని ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఘాట్ ల నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర డిపిఆర్ తయారు చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి వెల్లడించారు. మునిసిపల్, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, కార్పొరేటర్లు, కన్సల్టన్సీ సంస్థ ప్రతినిధులతో కలసి ఆయన గోదావరి ఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు, సింగరేణి ఇన్ టేక్ వెల్, గోలివాడ, జనగామ తదితర చోట్ల గోదావరి నదీ తీరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒక సారి వచ్చే పుష్కరాల సంధర్భంగా పుష్కర స్నానానికి రామగుండంకు రాష్ట్రశీ నలుమూలల నుండి లక్షలాదిగా విచ్చేసే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం





కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎంఎల్ఏ ఆదేశించారని అన్నారు . ఈ మేరకు డిపిఆర్ తయారు చేయడానికి ఆయా ఇంజనీర్లతో కలిసి గోదావరి నదీ తీర ప్రాంతాలను సందర్శించడం జరుగుతున్నదని అన్నారు. ఏడాది కన్నా ముందే ప్రతిపాదనలు తయారుచేసి ఎం ఎల్ ఎ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సూపరింటెశిడింగ్ ఇంజనీర్ గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, డిఇఇలు షాభాజ్, జమీల్, చంద్రమౌళి, టిపిఎస్ నవీన్, నీటి పారుదల శాఖ డిఇ శరత్ బాబు, నాయకులు సింగరేణి శ్రీనివాస్, ఎస్కె కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు ఉన్నారు. కాగా అంతకు ముందు ఆయన పుష్కర ఘాట్ ల నిర్మాణంపై ఎస్కె కన్సల్టెన్సీ రూపొందించిన మ్యాప్ ను నగర పాలక సంస్థ కార్యాలయంలో పరిశీలించారు.

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 06, 2026

# అయ్యప్పస్వామి సేవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జయేందర్ గురుస్వామికి ఘన సన్మానం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 5**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు అయ్యప్పస్వామి సేవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన జయేందర్ గురు స్వామిని ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్ శాలువా కప్పి గురుస్వామిని సత్కరించి అభినందనలు తెలిపారు. అయ్యప్పస్వామి సేవలో ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం సేవలు అందిస్తూ భక్తులకు మార్గదర్శకత్వం వహిస్తున్న జయేందర్ గురుస్వామి రాష్ట్ర స్థాయిలో ఈ బాధ్యతలు స్వీకరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భక్తి, సేవా భావంతో పనిచేస్తూ అయ్యప్పస్వామి సేవ సమితిని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.



ఈ సందర్భంగా పుల్లూరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ జయేందర్ గురుస్వామి నియామకం సమాజానికి గర్వకారణమని అన్నారు. అయ్యప్పస్వామి భక్తుల ఐక్యతకు, సేవా కార్యక్రమాల విస్తరణకు ఆయన నాయకత్వం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అయ్యప్పస్వామి సేవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. గురుస్వామి చేపట్టిన సేవా కార్యక్రమాలు భక్తులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీలకుంట గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యుడు అగ్గి శ్రీనివాస్, మూల తిరుపతి, శివ తదితరులు పాల్గొని జయేందర్ గురుస్వామికి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి అయ్యప్పస్వామి భక్తుల కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

అయ్యప్పస్వామి అనుగ్రహంతో జయేందర్ గురుస్వామి రాష్ట్ర స్థాయిలో మరింత గుర్తింపు సాధించి సేవా మార్గంలో ముందుకు సాగాలని, భక్తులందరికీ ఆదర్శంగా నిలవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు కోరుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వామికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని అందరూ ఆకాంక్షించారు.

# మాట నిలబెట్టుకున్న వార్డు మెంబర్ ఆడపిల్ల పెళ్లికి కానుకగా రూ.5,016 అందజేత

**భారతీయ వెలుగు ప్రతినిది జమ్మికుంట:మర్చి 5**
జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామపంచాయతీకి చెందిన ఒకటో వార్డు సభ్యుడు ఎర్ర రాజు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ప్రకటించిన ఆయన, తన మేనిఫెస్టోలో పేర్కొన్న వాగ్దానాల్లో భాగంగా ఆడపిల్లల వివాహాలకు సహాయం అందిస్తానని చెప్పిన మాటను ఆచరణలో చూపించారు.
ఈ క్రమంలో బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన ముత్యాల శ్రీనివాస్ -- రంజిత దంపతుల కుమార్తె అక్షయ వివాహం సందర్భంగా వార్డు సభ్యుడు ఎర్ర రాజు స్వయంగా హాజరై ఒక అన్నగా భావించి రూ.5,016 నగదు సహాయాన్ని అందజేశారు. పెళ్లి శుభసందర్భంలో కుటుంబ సభ్యులను అభినందిస్తూ, అక్షయ దాంపత్య జీవితం సుఖసంతోషాలతో



కొనసాగాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఎర్ర రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కేవలం మాటల్లోనే కాకుండా వాటిని అమలు చేయడం తన బాధ్యత అని అన్నారు. వార్డు ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి సహాయం అందిస్తానని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు తన వంతు సహకారం అందించడం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.
వార్డు అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రజల సహకారంతో ఒకటో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామస్తులు వార్డు సభ్యుడు ఎర్ర రాజును అభినందించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సహాయం చేయడం అభినందనీయమని, ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించడం మంచి నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

## నర్సాపూర్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో వివాహ వేడుకల్లో ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చ్ 4**
మెదక్ జిల్లానర్సాపూర్ నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఐశ్వర్య సంపదలతో నిండిపోవాలనిఆకాంక్షించారు.అనంతరం నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన






ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. ప్రభుత్వ పథకాల ద్వారా సాధించిన ఈ గృహం వారి కుటుంబానికి ఆనందం, భద్రత, అభివృద్ధి తీసుకురావాలనిఆకాంక్షించరు. ఇందిరమ్మ ఇండ్లు రానివారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఇండ్లు లేని వారికి సొంత స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని నానున్న రోజుల్లో నిరుపేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నిలకడగా ఉండి పరిపాలన చేస్తుందని ఆయన తెలియజేశారు ప్రతిపక్ష నాయకులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారికి మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన పై విరక్తి చెందే విధంగా ప్రచారాలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు రానివారికి కచ్చితంగా మంజూరు అయ్యేవిధంగానే చూస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నా నుండి 2 వేలు అక్రమంగా వసూలు చేశారు

» సర్పంచ్ భర్త పై చర్యలు తీసుకోవాలి

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని మార్చి 5**
మంథని మండలం గద్దలపల్లి (ధర్మారం) గ్రామానికి చెందిన అడ్డూరి సంపత్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త పంచాయతీ పెట్టి 2వేల రూపాయలను అక్రమంగా వసూలు చేసి క్షమాపణ చెప్పించి తనను అవమానానికి గురి చేసిన అతని పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసినందుకు చదువుకున్న వ్యక్తికి ఓటు వేయాలని గ్రామములో ప్రచారం చేసినందుకు కక్ష కట్టి తనను ఊరు ప్రజల ముందుకు పిలిపించి తనను తన చదువు





గురించి అవమానపరచడమే గాక విద్యను కూడా వెటకారం చేసి మాట్లాడినట్టు ఆరోపించారు.నన్ను క్షమాపణ చెప్పించి 2000 రూపాయలను అక్రమంగా జరిమానను విధించి నా యొక్క కిరాణా షాపును తొలగించాలని ఆదేశించారు. గ్రామంలో ఉన్న సర్పంచ్ గ్రామ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి గ్రామంలో వ్యక్తిగత సమస్యలను ప్రోత్సహిస్తూ పంచాయతీలకు కారణమవుతున్నాడు. గ్రామంలో గుడుంబా బెల్ట్ షాపుల్లో మద్యం విచ్చలవిడిగా ఎరులై పారుతుంది.యువకులు మద్యానికి, మత్తుకు బానిసై రోడ్ల మీద తిరుగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సర్పంచ్ వీటిపై దృష్టి పెట్టి గ్రామ అభివృద్ధికి సహకరించాల్సిందిగా కోరారు.

# ప్రచారం లోపం -- భక్తులకు శాపం

- శివ కళ్యాణం పై ప్రచారం కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం
- విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే శివ కళ్యాణం ఎక్కడ నిర్వహిస్తున్నారనే విషయంపై ప్రచారం కల్పించడంలో ఆలయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి అనంతరం వచ్చే పౌర్ణమి తర్వాత నిర్వహించే ఈ మహోత్సవానికి వేలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. అయితే కళ్యాణం ఎక్కడ నిర్వహిస్తారు అనే విషయంపై సరైన ప్రచారం లేకపోవడంతో భక్తులు అయోమయంలో పడుతున్నారని పేర్కొన్నారు. కళ్యాణం నిర్వహించే ప్రదేశం, సమయం తదితర వివరాలను గోడపత్రికలు, ఆహ్వాన పత్రికలు, అధికారిక ప్రకటనల ద్వారా ముందుగా తెలియజేయడంలో ఆలయ అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు.

# వేములవాడ 10వ వార్డులో దోమల నివారణ చర్యలు ముమ్మరం

**భారతీయ వెలుగు ప్రతినిధి, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని 10వ వార్డులో దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ చొరవతో మున్సిపల్ సిబ్బంది వార్డు అంతటా ఫాగింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వార్డులో పర్యటించి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు.

# న్యాయ నిర్మాణ్ భవన్‌కు ఈనెల 7న శంకుస్థాపన

**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయ నిర్మాణానికి ఈ నెల 7 న శనివారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, అలాగే హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్. తుకారాం జి, జస్టిస్ పి. శ్యామ్ కోసి, జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె. శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. జిల్లాలోని న్యాయవాదులు, న్యాయస్థాన ఉద్యోగులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు కోరారు.

# 1780 రోజులుగా కొనసాగుతున్న అన్నదానం

» పండ్లు, మినరల్ వాటర్ బాటిళ్ల పంపిణీ




**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రాజన్న, భీమేశ్వర ఆలయ సమీపంలోని లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ వద్ద మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో గత 1780 రోజులుగా నిరంతరం అన్నదానం కొనసాగిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. వరంగల్ కొత్తవాడకు చెందిన కల్లేపల్లి సత్యనారాయణ--శారద దంపతులు, జనగామకు చెందిన సాయి చరణ్--అన్విత దంపతులు, సందేసారపు వనిత--లక్ష్మణ్ దంపతులు తమ పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం అందించారు. అలాగే మఠం శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా అరటిపండ్లు, మినరల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు--స్నేహలత, ప్రతాప్--స్వప్న సంపత్, నగుబోతు రవీందర్--జ్యోతి తదితరులు సహకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, తోట రాజు, ప్రతాప్, నటరాజు తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు భోజనం అందించాలనుకునే దాతలు 92469 39388 నంబరును సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

# రాజన్న ఆలయంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు



**భారతీయ వెలుగు ప్రతినిధి, వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ గురువారం ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఉత్తర్వు ప్రతులను అందజేశారు. పర్యవేక్షకుడిగా పనిచేస్తూ ప్రస్తుతం బాసర జ్ఞాన సరస్వతి దేవాలయంలో బదిలీపై ఉన్న లక్ష్మణరావుకు సహాయక కార్యనిర్వాహణ అధికారిగా పదోన్నతి కల్పించారు. అలాగే దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఎడ్ల శివసాయి, ఓన్నారం భాస్కర్లను పర్యవేక్షకులుగా ప్రమోట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్, పర్యవేక్షకులు విజయ్ కుమార్, పురాణం వంశీ మోహన శర్మ, భాను, మర్రిపెల్లి లక్ష్మీనారాయణ, బొడుసు మహేష్, దిలీప్, నరేష్, లోకేష్, స్వితిన్ పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 06, 2026

# చర్లపల్లి '186/4' సర్వే నంబర్‌లో భూపోరు

» రంగంలోకి హైడ్రా బృందం.. ఇరుపక్షాల వాదనల వినతి

» 'గిఫ్ట్ డీడ్' అంటున్న సొసైటీ.. 'కోర్టు ఆర్డర్' అంటున్న మరో వర్గం

» పత్రాలతో రావాలని అధికారుల ఆదేశం.. తేల్చాల్సింది జీహెచ్ఎంసీనే!









**కాప్రా ప్రతినిధి (చెర్లపల్లి)మార్చ్ 5 భారతీయ వెలుగు**

నగర శివార్లలో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో, కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 186/4 స్థలం ఇప్పుడు వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఈ స్థలం విషయంలో ఈసీ నగర్ సొసైటీ సభ్యులు మరియు మరో వర్గం మధ్య గత కొంతకాలంగా సాగుతున్న వివాదంపై గురువారం 'హైడ్రా' అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ప్రజా ప్రభుత్వం భూ ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, ఈ విచారణ స్థానికంగా పెను దుమారం రేపుతోంది.

**భిన్న ధృవాల వాదనలు..**

ఈ వివాదంలో ఇరుపక్షాలు తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని వాదిస్తున్నాయి. ఈసీ నగర్ సొసైటీ ప్రతినిధులు అధికారులతో మాట్లాడుతూ.. ఈ స్థలం లేఅవుట్ ప్రకారం ఓపెన్ స్పేస్ అని, దీనిని నిబంధనల మేరకు మేము ఇప్పటికే జీహెచ్ఎంసీ కి గిఫ్ట్ డీడ్ చేశాము. ఇది ప్రజా అవసరాల కోసం కేటాయించిన పబ్లిక్ స్థలం అని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా మరో వర్గం తమ వాదనను వినిపించింది. ఈ స్థలం మా పట్టా భూమి. హైకోర్టు ఆదేశాల మేరకు ఏడీ సర్వే నిర్వహించి, అధికారులు స్వయంగా బౌండరీలను డీమార్క్ చేసి మాకు అప్పగించారు. చట్టప్రకారమే మేము ఈ స్థలాన్ని కలిగి ఉన్నాము అని వారు అధికారులకు వివరించారు. రికార్డుల వేటలో హైడ్రా..ఇరుపక్షాల వాదనలు విన్న హైడ్రా అధికారులు, ప్రస్తుతానికి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కేవలం మాటల ఆధారంగా కాకుండా, క్షేత్రస్థాయి రికార్డుల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇరువర్గాలు తమ వద్ద ఉన్న సేల్ డీడ్లు, గిఫ్ట్ డీడ్ పత్రాలు, కోర్టు ఉత్తర్వులు మరియు ఏడీ సర్వే రిపోర్టులను వెంటనే కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పాత్రపై సర్వత్రా చర్చ: కోట్లాది రూపాయల విలువైన ఈ భూమి విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ ఇది గిఫ్ట్ డీడ్ ద్వారా వచ్చిన ప్రభుత్వ భూమి అయితే, రికార్డుల్లో ఎందుకు ప్రతిబింబించడం లేదన్నది ఇప్పుడు మిస్టరీగా మారింది. హైడ్రా బృందం పత్రాలను పరిశీలించి, రెవెన్యూ రికార్డులతో సరిపోల్చిన తర్వాతే ఈ భూపోరుకు తెరపడనుంది. అప్పటి వరకు ఈ స్థలంలో యథాతథ స్థితిని కొనసాగించాలని అధికారులు సూచించినట్లు సమాచారం.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ ఈటల

**చిగురుమామిడి, మార్చి 05, భారతీయ వెలుగు**





చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జక్కుల రాజమ్మ - రవి ముదిరాజ్ ల కుమారుడు శ్యాం సుందర్ మానస ల వివాహానికి సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో ఈరోజు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారితో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెఎస్ఆర్ గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్, మాజీ సర్పంచ్ జక్కుల రవి, జిల్లా ఫిషరీస్ సొసైటీ డైరెక్టర్ జక్కుల బాబు, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు విష్ణుమాచారి బరిగల సదానందం, సుంకరి శ్రీనివాస్, నాగరాజు, ఆంజనేయులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**ములుగు, మార్చి 05.భారతీయ వెలుగు**

సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని క్షీరసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలను స్వీకరించి, తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి పాలన సాగించారు. జిల్లా విద్యాశాఖాధికారిగా: శివకుమార్, మండల విద్యాశాఖాధికారిగా: సందీప్, ప్రధానోపాధ్యాయుడిగా: అనంత్ తో మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పరిపాలనలోనూ, బోధనలోనూ విద్యార్థులు చూపిన చొరవ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు

# పేదోడి కళ్ళల్లో... సంతోషం చూడడమే కాంగ్రెస్

» అర్హులైన ప్రతి పేదకు... ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తాం

» మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి





**గజ్వేల్ మార్చి 05, భారతీయ వెలుగు**

పేదవాడి కళ్ళల్లో సంతోషం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం చేయించిన సందర్భంగా ఆయన ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, నేతలు ఊడేశీ సారిక శ్రీనివాస్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షరీఫ్‌తో కలిసి మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గానికి 35 వందల ఇండ్లను మంజూరు చేయగా, అందులో 80 శాతం లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సైతం లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సొంత స్థలం ఉన్న నిరుపేదలు నేరుగా తమను సంప్రదిస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని పేర్కొన్నారు. అంతేగాకుండా ప్రతి పేదకి రేషన్ కార్డు మంజూరి చేయడంతో పాటు సన్న బియ్యం అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం రూ 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500లకే వంట గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తోందని అన్నారు. గజ్వేల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత మేర నిధులు సాధిస్తూ వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు నాయిని యాదగిరి, గుంటుకు శ్రీనివాస్, నక్క రాములు గౌడ్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, రామరాజు, గుండు లక్ష్మణ్, నేత నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

# వంటిమామిడి మార్కెట్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

**ములుగు మార్చి 05, భారతీయ వెలుగు**





సిద్దిపేట పోలీస్ కమిషనర్ యస్. రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు, రాజీవ్ రహదారిపై ప్రయాణికులకు మరియు రైతులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈరోజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ఏసీపీ యం. సుమన్ కుమార్ ఆధ్వర్యంలో, వంటిమామిడి మార్కెట్ ప్రాంతంలో గజ్వేల్ ట్రాఫిక్, గజ్వేల్ రూరల్, గౌరారం మరియు ములుగు పోలీసులు సంయుక్తంగా ట్రాఫిక్ క్లియర్ చేశారు.రాజీవ్ రహదారిపై వాహనదారులకు, ముఖ్యంగా మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మరియు గజ్వేల్ రూరల్ సిఐలను ఏసీపీ సుమన్ కుమార్ ఆదేశించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సైలకు సూచించారు. రోడ్డు నియమాలు పాటించని వాహనదారులకు ఈ సందర్భంగా జరిమానాలు విధించారనీ తెలిపారు. ప్రతిరోజూ ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికతో సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, గజ్వేల్ రూరల్ సిఐ రవి రాజు, ఎస్సైలు కరుణాకర్ రెడ్డి, దామోదర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోగస్ ఉద్యోగులతో బురిడీ

» ఉద్యోగులు లేకున్నా.. రికార్డుల్లో చూపి వేతనాలు పొందిన వైనం

» సీఎం విచారణకు ఆదేశించడంతో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల్లో కలకలం

» 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ

» రంగంలోకి దిగిన కలెక్టర్లు.. ఖజానాకు నష్టంపై ఫోరెన్సిక్ ఆడిట్

» ఏజెన్సీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్న అధికారులు



**ప్రతినిధి మార్చ్ 5 భారతీయ వెలుగు**

రాష్ట్రంలో ప్రభుత్వ విభాగాల్లో బోగస్ ఉద్యోగుల కుంభకోణం మరోసారి చర్చనీయాంశమైంది. రికార్డుల ప్రకారం తెలంగాణలో 1,75,000 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులున్నారని, వీళ్లలో 25,000 మంది ఉద్యోగులు నిజంగా లేరని, కానీ వేతనాలు పొందుతున్నారని కలెక్టర్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇదేమీ గుర్తించకుండా కలెక్టర్లు వేతనాల ఫైళ్లపై ఎలా సంతకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై తక్షణమే విచారణ చేసి బోగస్ ఉద్యోగుల ద్వారా లబ్ధి పొందుతున్న ఏజెన్సీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే, మాజీ సీఎస్ శాంతికుమారి నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులను గుర్తించగా.. వారికి వేతనాలు ఆపేయాలని కూడా సీఎం ఆదేశించినట్టు తెలిసింది. బోగస్ ఉద్యోగుల రూపంలో గతే పదేళ్లుగా లబ్ధిపొందిన ఏజెన్సీలు, వాటి నిర్వాహకులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అసరమైతే ఈ మొత్తం వ్యవహారంపై ఆర్థిక శాఖ నేతృత్వంలో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. అక్రమ చెల్లింపులు ఎలా జరిగాయి? ఇందులో భాగస్వాములు ఎవరు? ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం జరిగింది? అనే అంశాలపై లోతుగా విచారణ చేయాలని సీఎం ఆదేశించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల ముసుగులో పేరోల్‌లో లేకుండానే వేతనాలు పొందుతున్న వారి లెక్కల తీయడంపై కలెక్టర్లు రంగంలోకి దిగారు. తమ పరిధిలో ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బంది వివరాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. శాఖల వారీగా ఏజెన్సీల వారీ.. ఎంత మంది పని చేస్తున్నారు ? వేతనాలు ఎంత మందికి చెల్లిస్తున్నారు? అనే లెక్కలు పంపాలని సంబంధిత విభాగాధిపతులను కలెక్టర్లు ఆదేశించారు. దీంతో బోగస్ ఉద్యోగుల పేరుతో లబ్ధిపొందుతున్న ఏజెన్సీల్లో వణుకు మొదలైంది.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు





**చిగురుమామిడి, మార్చి 04,భారతీయ వెలుగు**

బుధవారం రోజు జడ్.పి.హెచ్.ఎస్ బొమ్మనపల్లి పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడమైనది, ఐదు సంవత్సరాలు ఉపాధ్యాయులతో మరియు తోటి విద్యార్థులతో అనుబంధము తమ అనుభవాలు విద్యార్థులు పంచుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి కేవలం ఎంపీసీ, బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని సూచించారు. రాబోయే కాలంలో ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదవ తరగతి ఫలితాల్లో మంచి జీపీఏ సాధించాలని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు నెల రోజులు మొబైల్, సోషల్ మీడియా వాడొద్దని ఇచ్చిన సమయంలో పరీక్షలు పూర్తిగా రాయడం ప్రాక్టీస్ చేసుకోవాలని పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని చెప్పారు,పాఠశాలలో వివిధ తరగతుల వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం



» ఒకరు పరిస్థితి విషమం ... మరొకరికి తీవ్ర గాయాలు





**జవహర్ నగర్ కాప్రా ప్రతినిధి మార్చ్ 5 భారతీయ వెలుగు**

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్మీ డెంటల్ కాలేజీ సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొనడంతో ఒకరు పరిస్థితి విషమంగా ఉండగా మరొకరికి కాలు ఫ్రాక్చర్ అయ్యి తీవ్ర గాయాలకు గురయ్యాడు.ఈ ఘటనతో శాంతినగర్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.జవహర్నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పరిధిలోని శాంతినగర్ కాలనీకి చెందిన పెరుమాళ్ సుందరేష్ అలియాస్ అజయ్(22), హెర్మాన్(25)లు గురువారం సాయంత్రం తమ పల్సర్ వాహనం(టిఎస్ 04ఎఫ్సి8370)పై చెన్నాపురం నుంచి శాంతినగర్ కాలనీకి వస్తుండగా ఆర్మీ డెంటల్ కాలేజీ సమీపంలోని ప్రధాన రహదారి వద్ద ఎదురుగా వస్తున్న టాటా నెక్సాన్ కారు(టిజి 2203637) డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంగా నడుపుతూ పల్సర్ బైక్ ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో పల్సర్ వాహనం అదుపు తప్పి ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టగా వారికి కూడా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో పల్సర్ వాహనంపై వస్తున్న ఇద్దరిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా వారిలో అజయ్ పరిస్థితి విషమంగా ఉందని, హెర్మాన్ కాలు ఫ్రాక్చర్ అయినట్లు పోలీసులు తెలిపారు. కాగా కారులో వస్తున్న వ్యక్తులు ఆ కారును అక్కడే వదిలి మరో వాహనంలో అక్కడి నుండి వెళ్లినట్లు స్థానికులు పేర్కొన్నారు. అజయ్ తల్లి పండు రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ సైదయ్య తెలిపారు. శాంతినగర్ లో విషాదఛాయలు.... ప్రమాద ఘటనలో అజయ్ పరిస్థితి విషమంగా ఉండటం, హెర్మాన్ కాలు విరగడంతో శాంతినగర్

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 06, 2026

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా

» ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
» పాల్గొన్న జిజిఎఫ్ చెర్మన్ గున్న రాజేందర్ రెడ్డి,యానాల ప్రభాకర్ రెడ్డి
» కన్నుల పండుగ కాప్రా ప్రెస్ క్లబ్ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం







**ఏఎస్ రావునగర్, మార్చి 05 భారతీయ వెలుగు**
జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమ్యూనిటీ హాల్లో కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టులతో ఉద్యమ కాలం నుంచి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
చర్లపల్లి మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి మాట్లాడుతూ జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు కష్టసుఖాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి మాట్లాడుతూ జర్నలిస్టులు గత దశాబ్దకాలంగా తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించి తన ఉన్నతికి ఎంతో దోహదం చేశారని ప్రశంసించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కాప్రా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జ్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుగొండ సతీష్ బాబు, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యారెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు అంబటి వెంకటాచలం, కనుకుల రజనీకాంత్ రెడ్డి, జీవీఎన్ రావు, సుడుగు మహేందర్ రెడ్డి, బిజెపి హెచ్.బి కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, సంపత్ రావు, రేగొండ వెంకులు, బిఆర్ఎస్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే, బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకురాలు షేర్ మణమ్మ, బిఆర్ఎస్ నాయకులు గోగికర్ శివకుమార్, ఎస్ఎ. రహీం, రేగళ్ల సతీష్ రెడ్డి, శివసేన రాష్ట్ర కార్యదర్శి పూస శ్రీనివాస్, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, బిఆర్ఎస్ నాయకులు సుంకర సుశీల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గంప కృష్ణ గుప్తా, రేబెల్లి శ్రీనివాస్ గుప్తా, తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మహాత్మా గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ మాజీ పారా మిలిటరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర సైదయ్య గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**» భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో....**

భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. చిరంజీవి, కోశాధికారి సిహెచ్ వి. రామరాజు, ఉపాధ్యక్షులు బివి పుల్లారావు, కె. హనుమయ్య, సంయుక్త కార్యదర్శులు ఎన్. సదాలక్ష్మి, టి శ్రీనివాస్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్. అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ జి వెంకట్ రెడ్డి, సలహాదారులు వి. శేఖర్, వి. శ్రీరాములు, బి. శ్రీనివాస్ గుప్తా, ఎన్.జి. బాల గంగాధర్ రావు, పి. శివప్రసాద్, ఎన్. సురేందర్, కాలనీ నాయకులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

**» గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం**

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు గున్నా రాజేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి యానాల ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. మధు, సుభాష్ చంద్రబోస్, ప్రభాకర్ తదితరులు హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.

**» ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం**

కాప్రా ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులుగా మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులుగా గంగి కృష్ణ, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పటేల్ నరసింహ, యాట రాజు, వెంకటాపురం రవి, రామకృష్ణ, శ్రీహరి, రవి యాదవ్, వాసు, ఎండి. రియాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

**– హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం**
**– అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి**
**– తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియోగాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్‌ను సాక్షిగా పిలిచి దోషిగా ఆరోపణలు చేయడం సరికాదంటూ న్యాయవాది తన వాదనలు వినిపించారు. తప్పుడు విధానంలో కమిషన్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్థల మార్పిడి, ప్రాజెక్ట్ ఖర్చు అంచనాతోపాటు నిర్మాణ సంస్థలకు ఇవ్వడంలో ఎవరు లబ్ది పొందలేదన్నారు. ఈ కాళేశ్వరం కమిషన్ నివేదిక చెల్లదని.. దీనిపై స్టే ఇవ్వాలని హైకోర్టును పిటిషనర్ న్యాయవాది కోరారు. ఈ వాదనలు విన్న హైకోర్టు.. తదుపరి విచారణ మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

## పోలీసులతో గస్తీ ముమ్మరం

**– రాత్రి వేళల్లో కాలనీల్లో పర్యటన**

విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫుట్ పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసే దిశగా పోలీసులు వినూత్న కార్యాచరణ చేపట్టారు. కేవలం పెట్రోలింగ్ వాహనాల గస్తీకే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకు నేరుగా నడుచుకుంటూ వెళ్తూ 'మేమున్నం' అనే భరోసా కల్పించే విధంగా ఈ కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ప్యాట్రోల్ కార్లు, బ్లూ కోల్ట్ సిబ్బంది తమ వాహనాలను నిలిపివేసి, నిత్యం ప్రజలతో మమేకమవుతూ జనసంచారం అధికంగా ఉండే ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్‌లు, నివాస కాలనీలు, చిన్న చిన్న వీధుల్లో పోలీసులు కాలినడకన పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజల్లో భద్రతా భావనను పెంపొందించడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, అనుమానితులను తనిఖీ చేయడమే లక్ష్యంగా ఈ ఫుట్
పెట్రోలింగ్‌ను పోలీసులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. దీనివల్ల రాత్రి వేళల్లో సామాన్య ప్రజల్లో ధైర్యం పెరగడమే కాకుండా, నేరస్థుల్లో భయం కలుగుతోంది. క్షేత్రస్థాయిలో స్థానికులతో నేరుగా సంభాషించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ, నేర నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల రక్షణెళి ధ్యేయంగా ఈ ఫుట్ పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది వాహనాలను పక్కన పెట్టి, మార్కెట్లు, బస్టాండ్‌లు మరియు నివాస ప్రాంతాల్లో కాలినడకన పర్యటిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని ఇరుకైన సందుల్లో కూడా పోలీసులు తిరగడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పడుతోంది. రాత్రి వేళల్లో పనిచేసే కార్మికులు, వ్యాపారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.అనుమానాస్పద కదలికలు ఉంటే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. రాత్రి వేళల్లో కారణం లేకుండా తిరిగే వారు, పాత నేరస్థుల వివరాల సేకరిస్తారు. నిర్మానుష్య ప్రాంతాలలో మద్యం సేవించే వారి కట్టడి, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పూనుకొంటారు.
నంబర్ ప్లేట్ సరిగ్గా లేని, అనుమానాస్పదంగా ఉన్న వాహనాలు తనిఖీ చేస్తారు. ప్రజల మధ్య ఉండటం వల్ల పోలీసులపై ప్రజల్లో భరోసా భావం పెరుగుతుంది. స్థానికులతో స్నేహపూర్వకంగా ఉండడం వల్ల ఒక్కోసారి నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం తెలుసుకునే వీలుంది. కొత్తంగా కాలినడక గస్తీ వల్ల ప్రజలతో నేరుగా మాట్లాడే అవకాశం లభించడం ద్వారా పోలీసులకు స్థానిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతోందని పోలీసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పడటం వల్ల ముఖ్య సమాచారం త్వరగా అందుకునే వీలుందన్నారు. ప్రజల భద్రత కేవలం పోలీసుల బాధ్యతే కాదు, పౌరుల సహకారం కూడా అంతే ముఖ్యం. మీ పరిసరాల్లో ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెనుకాడకుండా పోలీసులకు సమాచారం అందించండి. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయాల్లో పోలీసులు నిర్వహిస్తున్న ఈ ఫుట్ ప్యాట్రోలింగ్ సరికొత్త ఒరవడిని సృష్టించింది.

## లఖింపూర్ ఖేరీలో దారుణం: నిద్రిస్తున్న మహిళపై నమ్మకద్రోహం



**ఉత్తరప్రదేశ్‌లో,లఖింపూర్ ఖేరీ ప్రతినిధి మార్చ్ 5 భారతీయ వెలుగు**
ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో మానవత్వాన్ని మంటగలిపే ఒక సంఘటన వెలుగులోకి వచ్చింది. అనారోగ్యంతో ఉన్న యజమాని భార్యపై ఇంటి పనివాడు నిరంతరం అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ముఖ్య అంశాలు: ?? ఘోర కలి: అనారోగ్యం కారణంగా నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక మహిళపై, ఆమెకు రక్షణగా ఉండాల్సిన పనివాడే కీచకుడిగా మారడం అత్యంత విచారకరం. అవకాశాన్ని ఆసరాగా చేసుకుని: బాధితురాలు డిప్రెషన్ (మానసిక ఒత్తిడి) కోసం మందులు వాడుతోంది. ఆ నిద్రమాత్రల ప్రభావంతో ఆమె గాఢ నిద్రలో ఉన్నప్పుడు, నిందితుడు ఆమెపై ఈ దారుణానికి ఒడిగట్టేవాడు. వరుస అఘాయిత్యాలు: ఈ దారుణం ఒక్క రోజుతో ఆగలేదు. ఆమె అపస్మారక స్థితిలో ఉన్న ప్రతిసారీ అతను పదే పదే ఈ ఘాతుకానికి పాల్పడేవాడు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు: చివరకు ఒకరోజు నిందితుడు తప్పుడు పని చేస్తూ ఉండగా అడ్డంగా దొరికిపోయాడు. దీనితో కుటుంబ సభ్యులు అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ?? చట్టపరమైన చర్యలు: నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసుపై లోతైన విచారణ కొనసాగుతోంది. ఇలాంటి నేరస్తులకు కఠిన శిక్ష పడాలని స్థానికులు కోరుతున్నారు

## ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన కాప్రా మీడియా ప్రతినిధులు..



**» జర్నలిస్టు లకు అండగా ఉంటా..ఈటెల**

**కాప్రా ప్రతినిధి మార్చ్ 5 భారతీయ వెలుగు**
నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రధాన పత్రికల సీనియర్ జర్నలిస్టులతో కూడిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రధాన పత్రికల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జ్యోతిర్మయ చారి, ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్, కోశాధికారి వట్టిపల్లి సురేష్, ఉపాధ్యక్షులు పలుగుల పవన్, లక్కిడి బాలరెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి గడ్డమీద బాలరాజు గౌడ్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ జర్నలిస్టులు కేసీ మోహన్, క్యాసాని సత్యనారాయణ, సహదేవా చారి, వేముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ తిరిగి కావాలని కోర్టుకు వెళ్లిన భర్త! ఈ వైరల్ పోస్ట్‌లోని ప్రధాన అంశాలు ఇవే:



**న్యూ ఢిల్లీ ప్రతినిధి భారతీయ వెలుగు**
త్యాగం: ఒక భర్త తన భార్య ప్రాణాలను కాపాడడం కోసం తన కిడ్నీని ఆమెకు దానం చేశాడు. వైవాహిక బంధం ముగింపు: అయితే, ఆ తర్వాత వారి మధ్య మనస్పర్థలు రావడంతో వారి వివాహం విడాకులతో ముగిసింది. కోర్టులో వింత విన్నపం: విడాకుల తర్వాత, సదరు వ్యక్తి తాను దానం చేసిన కిడ్నీని తనకు తిరిగి ఇచ్చేయాలని లేదా దానికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోర్టులో దావా వేశాడు. చట్టపరమైన చిక్కులు: సాధారణంగా అవయవ దానం అనేది చట్టబద్ధంగా ఒక "బహుమతి" (గిఫ్ట్ ) గా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని తిరిగి తీసుకోవడం సాధ్యం కాదని న్యాయ నిపుణులు పేర్కొంటారు. నైతికత (వీఎస్ )భావోద్వేగం: ఈ ఘటన మానవ సంబంధాల్లో ఉండే క్లిష్టతను మరియు విడాకుల సమయంలో తలెత్తే తీవ్రమైన కోపాన్ని సూచిస్తుంది.


## వంట గ్యాస్ గండం, సిలిండర్ల బుకింగ్..సరఫరా పై తాజా ఆంక్షలు..!!



**న్యూ ఢిల్లీ ప్రతినిధి భారతీయ వెలుగు**
వంటగ్యాస్ వినియోగదారులకు బిగ్ అలర్ట్. వంట గ్యాస్ సరఫరాకు గండం పొంచి ఉంది. పశ్చిమా సియాలో నెలకొన్ని ఉద్రిక్తతల ప్రభావం చమురు సరఫరా పై పడింది. దీంతో.. నాలుగు రోజులుగా వంట గ్యాస్ సిలిండర్ల కోసం బుకింగ్ ఒత్తిడి పెరుగుతోంది. దీంతో.. అనధికారికంగా ఆంక్షలను ఆయిల్ కంపెనీలు అమలు చేస్తున్నాయి. ఫలితంగా వినియోగదారుల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. బుకింగ్ కోసం తాజాగా నిర్దేశించిన గడువు పూర్తియిన తరువాతనే రిజిస్టర్ చేసుకోవటం ఈ ఆందోళనకు కారణంగా నిలుస్తోంది. పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటింట్లో మంట పుట్టిస్తున్నాయి. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వంటగ్యాస్ (ఎల్‌పిజి) సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ముడి చమురు నిల్వలు దాదాపు 8 వారాల వరకు ఉన్నప్పటికీ, సరఫరా పూర్తిగా నిలిచిపోతే ఇంధన రేషనింగ్ చేయాల్సిన గడ్డు పరిస్థితి తప్పదనే అంచనాలు మొదలు అయ్యాయి. ఫలితంగా డొమెస్టిక్ వంట గ్యాస్ వినియోగదారులు ముందుగానే గ్యాస్ రీఫిల్స్ కోసం పెద్ద ఎత్తున బుక్ చేసుకుంటున్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన జీహెచ్ఎంసీ ఎగ్జామినర్

**» సికింద్రాబాద్ జోనల్,లో35 వేలులంచంతీసుకొంటూ పట్టుబడిన అవినీతిచేప**



**సికింద్రాబాద్ ప్రతినిధి మార్చ్ 5 భారతీయ వెలుగు**
సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న జీహెచ్ఎంసీ అకౌంట్స్ సెక్షన్ ఎగ్జామినర్‌ను లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఫైల్‌ను జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌కు పంపించేందుకు -40,000 డిమాండ్ చేసి -35,000 స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంద్ని

## టెన్త్ విద్యార్థులకు శుభవార్త హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత ప్రయాణం

ఏపీలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీ తీపి కబురు చెప్పింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టికెట్ చూపిస్తే.. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా వెసులుబాటు కల్పించింది. ప్లలె వెలుగు, అల్టా ప్లలెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో విద్యార్థులు ఈ సదుపాయాన్ని పొందవచ్చు. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 6.42 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షలు జరిగే రోజుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని, తగినన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి ఆర్టీసీ ఎండీ ఆదేశాలు జారీ చేశారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 06, 2026

# సికింద్రాబాద్‌లో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు

- ఆక్రమణలు తొలగించండి మహాప్రభో అని ఆరు నెలలుగా ట్రాఫిక్ పోలీసుల విన్నపాలు
- చివరకు కదిలిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- ప్రభుత్వ శాఖల సమన్వయ లోపంతో రోడ్లు ఫుట్ పాత్ లు కబ్జా

**సికింద్రాబాద్ భారతీయ వెలుగు**

సికింద్రాబాద్ ప్రాంతంలో నెలల తరబడి కొనసాగుతున్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై ఎట్టకేలకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కదిలారు. రేతిఫైల్ ప్రాంతం నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దుకాణాలు, తాత్కాలిక షెడ్లు, వ్యాపారాలు ఏర్పాటు చేసిన వారిపై మెట్టుగూడ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులు చర్యలు చేపట్టారు. భారీ ఎత్తున ఆక్రమణలను తొలగిస్తూ ఫుట్‌పాత్‌లను స్వేచ్ఛగా ప్రజలు నడిచేలా చేయడానికి చర్యలు ప్రారంభించారు.

గత ఆరు నెలలుగా ఈ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఆక్రమణలతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడిచే స్థలం లేక రోడ్డు మీదకే దిగాల్సి రావడంతో ప్రమాదాల భయం పెరిగింది. ఈ పరిస్థితిపై





పలుమార్లు ట్రాఫిక్ పోలీసులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో సమస్య మరింత తీవ్రమైంది.

ట్రాఫిక్ పోలీసులు మాత్రం తమ వంతు బాధ్యతను గుర్తుచేస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు కలసి సమన్వయం చేస్తే ఫుట్‌పాత్ ఆక్రమణలు జరగకుండా కట్టడి చేయగలం అని పేర్కొన్నారు. ఆక్రమణలు తొలగించిన తర్వాత మళ్లీ అదే పరిస్థితి ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షణ అవసరమని ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, సిఐ రవికుమార్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం చేపట్టిన చర్యలతో కొంత మేర ఫుట్‌పాత్‌లు ఖాళీ అయినప్పటికీ, ప్రజలు మాత్రం ఈ చర్యలు తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా ఉండాలని కోరుతున్నారు. తరచూ ఆక్రమణలు తొలగించకపోతే కొద్ది రోజుల్లోనే మళ్లీ పాత పరిస్థితి వస్తుందని పాదాచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిత్యం ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన నిఘా పెట్టాలని విన్నవిస్తున్నారు. నగరంలో ఫుట్ పాత్ లపై నడిచే హక్కు ప్రజలది, ఆ హక్కును కాపాడటం ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారుల బాధ్యత అని వారు గుర్తుచేస్తున్నారు.

అధికారులు తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తేనే సికింద్రాబాద్‌లో ఫుట్‌పాత్‌లు నిజంగా ప్రజలకే దక్కుతాయని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

అలాగే ఆక్రమణలకు సహకరించే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఫుడ్ పాత్ ఆక్రమణలపై

అధికారులు నిత్యం కఠిన చర్యలు కొనసాగించాలని నగరవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య, న్యాక్ ఇంజనీర్ ప్రకాష్, చైన్ మెన్ రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జోనల్ ఆఫీసులో ఏసీబి దాడులు

- సికింద్రాబాద్ జోనల్ ఆఫీస్ లో సంతోష్ అకౌంట్స్ ఆఫీసర్ ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డారు
- 4వ తరగతి సహ ఉద్యోగి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 40 వైలు డిమాండు 35 వైలు తీసుకుంటూ ఏసీబికి చిక్కిన సంతోష్ కుమార్
- ఏసీబీ దాడులతో ఉద్యోగులలో మార్పు వచ్చేనా చట్టంలో మార్పు తెచ్చేనా ?
- మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లో తోటి ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఉన్నతాధికారులు
- ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఎక్కువే లంచాలు మక్కువేనా ?
- ఏసీబీ చట్టాల్లో మార్పు రావాలి అంటున్న బాధితులు

**సికింద్రాబాద్ మార్చ్ 5 భారతీయ వెలుగు**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సికింద్రాబాద్ జోనల్ ఆఫీసులో అకౌంట్ ఆఫీసర్ సంతోష్ కుమార్ 4వ తరగతి సహ ఉద్యోగి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 40 వేయిలు డిమాండ్ చేసి 35 వేయిలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లంచగొండి అధికారి సంతోష్ కుమార్. వివరాల్లోకి



వెళితే 4వ తరగతి మద్దూరుగా సుమారు 30 నుంచి 35 ఏళ్లు సర్వీస్ చేసి రిటైర్మెంట్ అయిన వ్యక్తిని డబ్బులు డిమాండ్ చేసి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని నాలుగో తరగతి ఉద్యోగులు అంటున్నారు. సహ ఉద్యోగులు అంటూ మానవత్వం లేకుండా నిరభ్యంగా కరాకండిగా ఈ ఫైలు చేయాలంటే నీవు నేను అడిగిన డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ తెగేసి చెప్పడంతో నాలుగవ తరగతి మజ్దూర్ అయినటువంటి సహ ఉద్యోగి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి చాక చక్యంగా 40 వేయిలు డిమాండ్ చేసి 35 వేయిలు తీసుకుంటున్న అకౌంట్ ఆఫీసర్ సంతోష్ కుమార్ ని ఏసీబీ దాడులలో రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందని ఏసీబీ ఉన్నతాధికారి ఎసిబి సిటీ రేంజ్ 2 గంగాధని శ్రీధర్ మీడియాకు తెలిపారు. ఏసీబీ అధికారి గంగాధని శ్రీధర్ మాట్లాడుతూ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ లంచం అడిగిన ఉద్యోగులపై మాకు ఫిర్యాదు చేయాలంటూ 1064 దయల్ చేసి మాకు ఫిర్యాదు చేసినట్లయితే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని, ప్రజలు ముందుకు రానంతవరకు అధికారులలో మార్పు రాదని ఫిర్యాదు చేసే ధైర్యం అందరిలో రావాలని అలా వచ్చిన రోజే మన రాష్ట్రం మన దేశం అవినీతి రహిత పాలన ప్రజలకు అందుతుందని ఆయన మీడియా ముఖంగా తెలిపారు. ఏసీబీ దాడులతో సికింద్రాబాద్ జోనల్ ఆఫీసులో ఒక అలజడి నెలకొన్నదని ఈ సందర్భంగా మీడియాతో బాధితుడైన నాలుగవ తరగతి ఉద్యోగి మీడియాకు తెలిపారు. ఒక సంతకము గతంలో ఒక అధికారి చేయనందుకు ఆ తప్పును సాకుగా చూసుకొని 40 వేయిలు అడిగారని అందులో 35 వేయిలు ఇస్తానని ఒప్పుకొని ఏసీబీని ఆశ్రయించి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందని ఆయన మీడియాకు తెలిపారు. లంచం అడిగిన అధికారిపై ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేసి పట్టించాలని సహ ఉద్యోగి లంచాలు ఇవ్వలేని స్థితిలో ఉన్న బాధితులకు ఒక సందేశంగా తెలిపారు. ఈ ఏసీబీ దాడుల కార్యక్రమంలో ఏసీబీ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 16 సంవత్సరాలలో అనేక గుళ్ళు నిర్మాణం సంజీవయ్య స్వామి గుడి నిర్మాణం ఎందుకు కాలేదు..?

**భారతీయ వెలుగు దోమ**

పరిగి మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థసారధి పంతులు మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలను బిజెపి పార్టీ తరఫున ఖండించిన నాయకులు. దోమ మండలం మోత్కూరు గ్రామంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ కే.శవత్ కుమార్ రెడ్డి తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... దోమ మండలం దొంగ ఎంకేపల్లి గ్రామంలోని శ్రీ సంజీవయ్య స్వామి ఆలయానికి ధర్మకర్త అని చెప్పుకుంటున్న సిద్ధాంతి పార్థసారధి పంతులు. 2010 గుడి ఆలయానికి ఎండోమెంట్ పెట్టడం జరిగిందని 2023 తాను సొంతంగా గుడి పరిమిషన్ తెప్పించానని అన్నారు మరి ఇప్పుడు గుడి పనులు ఎందుకు ఆగిపోయినాయి అని ప్రశ్నించారు. 2026 డిస్మెంటల్ పర్మిషన్ ఉంది అని అన్నారు. 2025 డిసెంబర్ లో సర్పంచ్ ల ఎన్నికలు జరిగినాయి కద గుడికి ఎన్నికలకు ఏమి సంబంధం ఉన్నాయని అన్నారు. కోట్ల రూపాయలు గడించే ఆలయ భూములు పరిగి పట్టణంలో ఆలయ భూములు కబ్జాకు గురవుతున్నాయని పార్థసారథి పంతులు చెబుతున్నారు మరి ఆపే బాధ్యత మీపై లేదా అని ప్రశ్నించారు. రావులపల్లి లో 36 వ సర్వే నంబర్ భూమి ఎక్కడ, ముంతకాబా వుంది ధర్మకర్త మీరు అని రుజువయింది. 1400 ఎకరాల పైచిలుకు భూములు నామీద ఉన్నాయని చెప్పారు పేదలకు పంచివ్వాల్సిన భూములు రికార్డులు మారిన భూములు ఎక్కడ ఉన్నాయి?



ముంత కాబా మీ పేరు మీద ఉన్నాయని అడుగుతున్నామని అన్నారు. కబ్జాకు గురైన భూముల వివరాలు మీరే ఇవ్వాలి 16 సంవత్సరాలలో పరిగి లో అనేక గుళ్ళు నిర్మాణాల్లో ఉన్నాయని మరి ఈ సంజీవయ్య స్వామి గుడి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు.

హరికృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. దేవాలయ భూములకు ధర్మకర్తలు మీరైవుండి భూములు పరీక్షించకపోవడమే కాకుండా కబ్జాకోరులుగా వ్యవహరించడాన్ని బిజెపి పార్టీ తరఫున ఖండిస్తున్నామని అన్నారు. ఎవరైనా సరే హిందూ దేవాలయాలను భూములను కబ్జాకు గురిచేసిన కారకులను హిందూ ధర్మం విషయంలో ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. దొంగ ఎంకేపల్లి గ్రామం నుండి మొదలైన ఉద్యమం ఇంతటితో ఆగదని అన్నారు. కొంతమంది దగా కోరలు దేవాలయాలను, పరిగి కృష్ణమ్మ గుడి శ్రీకృష్ణ గుడి లోని విగ్రహాన్ని దొంగలించి తీసుకపోతే మళ్లీ తిరిగి తీసుకువచ్చి ఇంట్లో పెట్టుకున్నారు తప్ప ఇప్పటివరకు విగ్రహాన్ని పునర్ ప్రతిష్ఠాపన చేయలేదని అన్నారు. అరుదుగా ఉండే కృష్ణమ్మ గుడి గబ్బిదాలతో నివాసంగా మారిందని గుడికి సంబంధించిన భూములు ఎక్కడ అని ప్రశ్నించారు. దేవాలయ భూములను కబ్జాకు గురి చేస్తున్న వీరందరినీ ప్రజల ముందు త్వరలో నిలబెడతామని అన్నారు. ముకుంద నాగేశ్వర్ మాట్లాడుతూ.. దొంగ ఎంకేపల్లి శ్రీ సంజీవయ్య స్వామి గుడికి సంబంధించిన 104 ఎకరాల భూమి కౌలు డబ్బులు తో గుడి అభివృద్ధి చేయవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ తో విచారణ జరిపించాలని సిద్ధాంతి పార్థసారథి పంతులు అన్నారు కానీ కలెక్టర్ను కూడా ప్రస్తుత ప్రభుత్వాలు మభ్యపెడుతున్నాయని ఒక హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు. 30 సంవత్సరాలుగా శ్రీకృష్ణ గుడి శిథిలా వ్యవస్థకు చేరిందని పునర్నిర్మాణం గుర్తుకు రావడం లేదని అన్నారు. కిష్టమ్మ గుడి శ్రీకృష్ణ గుడికి సంబంధించిన భూములు ఎక్కడ ఏమిటి ఎవరు గుర్తించడం లేదని అన్నారు. తాజా మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. భూములు అన్యాక్రాంతమైతే పట్టించుకోకపోవడం ఏమిటని పరిగి నియోజకవర్గంలోని ప్రజలు అడుగుతున్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల అధ్యక్షులు ,మాజీ అధ్యక్షులు శేరి రామ్ రెడ్డి ,బాలకృష్ణారెడ్డి, జాకా సురేష్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'

### 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

**భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చి 5**

తెలంగాణ ప్రభుత్వ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు మార్చి 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గురువారం ఉదయం చేగుంట మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి,పది రోజుల ప్రత్యేక డ్రైవ్ (మార్చి 6 – 15) లో చేపట్టాల్సిన రోజువారీ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు . ఈ ప్రణాళికలో భాగంగా మొదటి రోజు జిల్లా స్థాయి సన్నాహక సమావేశంతో పాటు,కార్యాలయ ప్రాంగణాల శుభ్రతను చేపట్టాలని, రెండో రోజు



పాఠశాలలు, అంగన్‌వాడీలు, మార్కెట్ల వంటి బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయాలని సూచించారు. 8 నుండి 10వ తేదీ వరకు తడి, పొడి చెత్త సేకరణపై ప్రచారం, డ్రైనేజీల పూడికతీత వంటి పనులు నిర్వహించాల్సి ఉంటుంది. మార్చి 11న నీటి ట్యాంకుల క్లోరినేషన్, 12న కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శిక్షణ, 13న 'ఫ్రైడే – డ్రై డే' పాటిస్తూ చెరువుల శుభ్రత, 14 మరియు 15 తేదీల్లో నర్సరీ పనులు, వీధి కుక్కల సర్వే వంటి కార్యక్రమాలు చేపట్టాలని షెడ్యూల్ ఖరారు చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఈ 10 రోజుల్లో నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, దీనికోసం గ్రామ పంచాయతీ సాధారణ నిధులు లేదా ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో చేగుంట ఎంపీడీఓ టి. చిన్నారెడ్డి, తహశీల్దార్ కె. శివ ప్రసాద్, ఎంపీఓ విజయ్ పాల్, మండల వ్యవసాయ అధికారి ఎం. హరిప్రసాద్, మిషన్ భగీరథ ఏఈ దివ్య, హౌసింగ్ ఏఈ రియాజ్ ఉద్దీన్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాచగిరి బ్రహ్మోత్సవాలకు

### - మంత్రి వివేకు ఆహ్వాన పత్రికను అందజేసిన పాలక మండలి

**భారతీయ వెలుగు చేగుంట గజ్వేల్, మార్చ్ 5:** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని



ఆలయ పాలకమండలి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామికి ఆహ్వాన పత్రికను అందజేశారు. గురువారం హైదరాబాద్లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఆలయ పాలకమండలి చైర్మన్ పల్లెర్ల రవీందర్, ఈవో రంగాచారిలు మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రికి అర్చకులచే వేద ఆశీర్వచనము, స్వామివారి శేష వస్త్రము, ప్రసాదము అందజేశారు. ఈనెల 8వ తేదీ నుండి జరుగు వార్షిక బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా శ్రీ వారు కోరారు. వారి వెంట ఆలయ సిబ్బంది సుధాకర్, రిటైర్డ్ ఉప ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, పురోహితులు గోపాలకృష్ణ శర్మ తదితరులు ఉన్నారు.

## మైలారం వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న హనుమంతు ముదిరాజ్

**భారతీయ వెలుగు దోమ**

దోమ మండలం మైలారం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి కుటుంబ సమేతంగా వెళ్లిన డిసిసి ప్రధాన కార్యదర్శి, టీజీ టీజేఎంయు ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్. దేవాలయ చైర్మన్ రాములు పవార్ నాయక్, మైలారం సర్పంచి రాములు తదితరులు పాల్గొన్నారు.



## పరిమితికి మించి సీలింగ్ భూమి కలిగి ఉన్న భూముల్ని పేదలకు పంచాలి

### బీఎంపీ పార్టీ వికరాబాద్ జిల్లా అధ్యక్షులు ఘట్యా నాయక్ డిమాండ్

**భారతీయ వెలుగు పరిగి**




దేవాలయ భూములను అన్యాక్రాంతం చేయడమే కాకుండా, అక్రమంగా పరిమితికి మించి సీలింగ్ భూముల్ని కలిగి ఉన్న పార్థసారథి భూముల్ని భూమి లేని నీరు పేదలకు పంచాలని బిఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ ఘట్యా నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంజీవ స్వామి ఆలయానికి వంశ పారంపర్యంగా ధర్మకర్తలుగా ఉన్నామని చెప్పుకుంటూనే గుడి శిథిలావస్థలో ఉండగా కనీసం ధూప దీప నైవేద్యాలను కూడ పట్టించుకోకుండా ఇన్నిరోజులు తాత్సారం చేసి, ఇప్పుడు తగుదునమ్మా అంటూ నేను ఇది చేశా అధి చేశా అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన సంజీవ స్వామి జాతర మహోత్సవాలు నేడు వెల వెల పోవడానికి కారణం ప్రజలా లేక ధర్మకర్తల అనేది ఆ స్వామికే తెలుసని అన్నారు. ఇప్పటివరకు ఏ రోజు కూడ ధర్మకర్తల సమావేశం నిర్వహించి గుడి బాగుకోసం ఏం నిర్ణయాలు తీసుకున్నారో పార్థసారథి కి తప్ప మిగతా వారికి తెలుసో లేదో అన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే వారు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో స్వయంగా వారి నోటివెంట మాకు 1400 ఎకరాల సీలింగ్ భూమి ఉంది అని మాట్లాడటం ప్రజలందరూ ఇప్పటికే గమనించారని అన్నారు. 1970 –73 సీలింగ్ యాక్ట్ ప్రకారం ఒక కుటుంబానికి 50 ఎకరాకు మించి భూమి ఉండొద్దని ఉన్నది తనకు తెలియదా అని ప్రశ్నించారు. కుటుంబంలో 5 మంది సభ్యులు ఉంటే 10 – 18 ఎకరాల మాగాణి 60 ఎకరాల లోపు మెట్ట ఉండొచ్చు అని యాక్ట్ చెబుతుందని ఈ లెక్కన 1400 ఎకరాల భూమి ఎలా సమకూరిందని ప్రశ్నించారు. ఇలా అయితే సంజీవ స్వామి ఆలయ భూములు కూడ స్వాహా అయ్యాయేమో అనే అనుమానం తన స్టేట్మెంట్ విన్నాక ఎవరికైనా కలుగుతుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రంగా ఈ విషయంలో జోక్యం చేసుకొని దర్యాప్తు చేసి ఆలయానికి ధర్మకర్తలుగా గ్రామస్తులనే నియమించాలని దానితోపాటు పార్థసారది భూమి వివరాలు లెక్కలు తీసి అక్రమంగా ఉన్న,పరిమితికి మించి ఉన్న భూముల్ని ప్రభుత్వం భూమి లేని పేదలకు పంచాలని డిమాండు చేశారు.

## ప్రజా పాలన ప్రగతి పరణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**భారతీయ వెలుగు పరిగి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పురపాలక సంఘం పరిగి చైర్ పర్సన్, కమిషనర్,వైస్ చైర్ పర్సన్ సభ్యులు 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో మార్చి 6 నుంచి జూన్ 12 2026 వరకు మొదటి పది రోజులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని 18 వార్డులలో మున్సిపల్ సిబ్బంది అందరూ వారికి కేటాయించిన వార్డుల వారిగా ప్రతిరోజు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అమలు చేయాలని ఆదేశించడమైనది.

TGTEL/26/A0320
భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం మార్చి 06, 2026




## భారత్‌ను ఫైనల్‌కి చేర్చడంలో ఎవరికి ఎన్ని పాయింట్లు ఇస్తారు?

టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లోకి టీమ్ ఇండియా ఘనంగా అడుగుపెట్టింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీ ఫైనల్ లో విజయం సాధించి నాలుగోసారి పొట్టి కప్ తుదిపోరుకు చేరింది. ఇక ఈ ప్రపంచకప్‌లో ఇప్పటివరకు ఒకరిద్దరు ఆటగాళ్ల ప్రతిభతో విజయాలు సాధిస్తూ వచ్చిన భారత్‌కు.. ఈ గెలుపు దక్కడంలో పలువురు క్రికెటర్ల ప్రతిభ ఉపయోగపడింది. మరి వారిలో ఎవరికి ఎంత రేటింగ్ ఇస్తారు? దిగువ పోల్‌లో మీ అభిప్రాయం తెలియజేయండి. (ఒక్కో ప్లేయర్‌కు గరిష్ఠంగా మూడు పాయింట్లు ఇవ్వొచ్చు)



## అదరగొట్టిన సంజు శాంసన్.. ఇంగ్లాండ్ లక్ష్యం 254 పరుగులు

టీ20 ప్రపంచ కప్ 2026 సెమీస్‌లో ఇంగ్లాండ్‌కు భారత్ 254 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. వాంఖడే వేదికగా కొనసాగుతున్న ఈ మ్యాచ్‌లో మరోసారి సంజు శాంసన్ (89: 42 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, కొద్దిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. సంజుతోపాటు శివమ్ దూబె (43: 25 బంతుల్లో ఒక ఫోర్, 4 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో విల్ జాక్స్ 2, అదిల్ రషీద్ 2, ఆర్చర్ ఒకటి చొప్పున వికెట్లు తీశారు.

ఓపెనర్ అభిషేక్ శర్మ (9) మరోసారి నిరాశ పరిచాడు. సంజుతోపాటు ఇషాన్ కిషన్ (39: 18 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రెండో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నిర్మించాడు. ఇషాన్ ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన శివమ్ దూబెతో కలిసి సంజు ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. విండీస్‌పై సెంచరీ చేసేందుకు సంజుకు కుదరలేదు. ఈసారైనా ఆ మార్క్‌ను అందుకొంటాడని అభిమానులు భావించారు. అతడి దూకుడు కూడా అదే స్థాయిలో ఉంది. అయితే, భారీ షాట్‌కు యత్నించి విల్ జాక్స్ బౌలింగ్‌లో సంజు 89 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పెవిలియన్‌కు చేరాడు. అనంతరం వచ్చిన కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (11) ఎక్కువ సమయం నిలవలేదు. అయితే, అనవసర పరుగుకు యత్నించిన దూబె కూడా హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. ఆఖర్లో హార్దిక్ పాండ్య (27: 12 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), తిలక్ వర్మ (21: 7 బంతుల్లో 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడారు. దీంతో భారత్ స్కోరు బోర్డు 250 పరుగులను దాటేసింది. ఈ ప్రపంచ కప్‌లో ఇది మూడో అత్యధిక స్కోరు కావడం గమనార్హం.



### ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్‌పై విజయం..

# ఫైనల్‌కు టీమ్‌ఇండియా

ముంబయి: టీ20 ప్రపంచ కప్ 2026లో టీమ్‌ఇండియా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఇంగ్లాండ్ 7 వికెట్ల నష్టానికి 246 పరుగులు చేసింది. జాకబ్ బెతెల్ (105; 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 ఫోర్లు) భారీ ఇన్నింగ్స్ ఆడినా ఇంగ్లాండ్‌కు ఓటమి తప్పలేదు.

ఆ జట్టు విజయానికి చివరి ఓవర్‌లో (శివమ్ దూబె బౌలర్) 30 పరుగులు అవసరం కాగా.. వైడ్‌తో కలిపి 22 రన్స్ వచ్చాయి. తొలి బంతికి ఒక పరుగు పూర్తి చేసుకున్న బెతెల్ రనౌటయ్యాడు. తర్వాత రెండు బంతులకు సింగిల్స్ వచ్చాయి. చివరి మూడు బాల్స్‌లో ఒక వైడ్ రాగా.. జోఫ్రా ఆర్చర్ (19) మూడు సిక్సర్లు బాదాడు. విల్ జాక్స్ (35; 20 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), జోస్ బట్లర్ (25), టామ్ బంటన్ (17) పరుగులు చేశారు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్య 2, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఆదివారం (మార్చి 8న) అహ్మదాబాద్‌లో న్యూజిలాండ్, భారత్ మధ్య ఫైనల్ జరగనుంది.

తొలుత భారత బ్యాటర్లలో సంజు శాంసన్ (89; 42 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. శివమ్ దూబె (43; 25 బంతుల్లో ఒక ఫోర్, 4 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (39; 18 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడారు. హార్దిక్ పాండ్య (27), తిలక్ వర్మ (21) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో విల్ జాక్స్ 2, అదిల్ రషీద్ 2, ఆర్చర్ ఒకటి చొప్పున వికెట్లు తీశారు.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131